


నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
ప్రకాశం బాపట్ల
మంగళవారం | 13 మే 2025





# జిల్లాను ప్రగతిపథంలో నడిపిద్దాం

- ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు సమన్వయంతో పని చేయాలి
- పేద వర్గాల అభ్యున్నతే ధ్యేయం
- సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత
- అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి
- ప్రజలకు తాగు నీటి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలి
- పేద వర్గాలకు ఉపాధి హామీ పని కల్పించాలి
- జిల్లా సమీక్ష మండలి సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- తాగునీటి సమస్యలను లేవనెత్తిన అధికార, విపక్ష ఎమ్మెల్యేలు
- సమావేశంలో వీరజవాన్‌లకు ఘననివాళి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులైన పేద వర్గాల ప్రజలకు సమగ్రంగా అందించడంతో పాటు ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో సమగ్రమైన ప్రణాళికలతో పనిచేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా సమీక్ష మండలి సమావేశం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, డ్రింకింగ్ వాటర్, పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లి యోజన, పిజిఆర్ఎస్ తదితర అంశాలపై క్షుణ్ణంగా సమీక్షించి ఆయా కార్యక్రమాల అమలులో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, పార్లమెంట్




సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, శాసనమండలి సభ్యులు తూమాటి మాధవరావు, ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, దర్శి, యర్రగొండపాలెం, ఎస్.ఎన్.పాడు, కందుకూరు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు, కందుల నారాయణరెడ్డి, డా. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ముత్తుముల అశోక్‌రెడ్డి, డా. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, టి.చంద్రశేఖర్, బి.ఎన్.విజయకుమార్, ఇంటూరి నాగేశ్వరరావు, ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా. నూకసాని బాలాజీ, ఎపి స్టేట్ అగ్రికల్చర్ మిషన్ చైర్మన్ మారెడ్డి శ్రీనివాసులరెడ్డి, ఎపి మాల వెల్ఫేర్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా. పి.విజయకుమార్, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, వై.పాలెం, దర్శి నియోజకవర్గాల ఇంచార్జీలు ఎరిక్షన్ బాబు, డా.లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లా సమీక్ష మండలి సమావేశంలో సహచర మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, జిల్లా శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, వివిధ కార్పోరేషన్ల చైర్మన్ల సమక్షంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, డ్రింకింగ్ వాటర్, పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లి యోజన, పిజిఆర్ఎస్ తదితర శాఖల ద్వారా జరుగుచున్న కార్యక్రమాల అమలులో క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి సమస్యలపై పూర్తిగా అవగాహన కల్పించుకొని కూలంకషంగా చర్చించడంతో పాటు ఆ సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యల మిగతా 3లో

## కూటమిలో కక్ష సాధింపు ఉండదు

**తప్పు చేసిన వారిపైనే చట్ట ప్రకారం చర్యలు**

**వైసిపి హయాంలోనే రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం**

**గత ఐదేళ్లలో పాపాలు, మోసాలకు బుద్ధి చెప్పిన ప్రజలు**

**మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వంలో ఎలాంటి కక్ష సాధింపు చర్యలు లేవని, వైసీపీ హయాంలోనే రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగం నడిచిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. సోమవారం ఒంగోలు సమీపం లోని ఏడుకొండలపాడులో నూతనంగా నిర్మించిన హర్షిని మహిళ ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో నూతనంగా విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం శుభ పరిణామమని, ఈ కళాశాల ఏర్పాటుతో సమీప గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు తక్కువ ఫీజులతో ఇంజనీరింగ్ చదివే అవకాశం లభిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తోందని, లోకేష్ మంత్రిగా విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. అనంతరం మిగతా 3లో

## శ్రీహర్షిణీ విద్యాసంస్థల ప్రస్థానం స్ఫూర్తిదాయకం

**మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభోత్సవంలో మంత్రులు గొట్టిపాటి రవి, స్వామి, ప్రజాప్రతినిధులు**




8 లో...

## కష్టానికి దక్కిన గౌరవం



3 లో...

**జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌కు రాష్ట్ర స్థాయి పదవి**

**ఏపి లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ చైర్మన్‌గా రియాజ్ నియామకం**

**ఉమ్మడి ప్రకాశం జనసైనికుల్లో హర్షం, ఒంగోలులో సంబరాలు**



## తప్పు చేసిన వారికే రెడ్ బుక్

**కూటమి ప్రభుత్వంపై వైసిపి విమర్శలు సిగ్గుచేటు**

**జగన్ పాలనలో విద్యుత్ రంగం నిర్వీర్యం**

**విద్యుత్ ఛార్జీలు పెంచలేదు, ఇకపై పెంచం**

**పీక్ అవర్స్‌లో రూ.4.60కే యూనిట్ విద్యుత్**

**మీడియాతో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి**

ఒంగోలు, మేజర్‌న్యూస్: తప్పు చేసిన వారికి మాత్రమే రెడ్ బుక్ వర్తిస్తుందని, వారు కచ్చితంగా శిక్షను అనుభవిస్తారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హెచ్చరించారు. ఇది ప్రజల ప్రభుత్వం, ప్రజలు స్వేచ్ఛగా తిరగాలనే కారణంగానే ఎవరినీ ఇబ్బంది పెట్టడం లేదని, పెట్టబోమని మంత్రి స్పష్టం చేశారు. జగన్ మోహన్ రెడ్డి సర్కార్ విద్యుత్ శాఖను ఆదాయ వనరుగా వాడుకుని ప్రజలపై మోయలేని భారం మోపిందని మండిపడ్డారు. మద్దిపాడు మండలం లోని ఏడుగుండ్లపాడులో మిగతా 3లో


సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# శ్రీ పట్టాభిరామస్వామి దేవస్థానానికి భూమి వితరణ



హనుమంతునిపాడు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని చిన్న ముప్పాళ్ళపడు గ్రామంలోని ఎస్సీ కాలనీలో మాల పల్లెలో వెలసిన శ్రీ పట్టాభిరామ స్వామి వారి దేవస్థానము నకు కీ.శే. దమ్ము పెద్ద చెన్నయ్య ధర్మ పత్ని అచ్చమ్మ మనవడు క్రీస్తు శేషులు దమ్ము చెన్నరాయుడు జ్ఞాప కార్థం దమ్ము కొండయ్య సతీమణి అనసూయమ్మ 7.1/2 సెంటు భూమి దానం చేశారు. ఈ కార్యక్రమంలో శిలాఫల కాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు వెలిగండ్ల మండలం జంగం నరసయ్య పల్లి గ్రామానికి చెందిన తీట్ల నారాయణ ముప్పాళ్ళ పాడు గ్రామానికి చెందిన ఉపాధ్యా యులు కొటికల బాదుర్ల పాల్గొని శిలాఫల కాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో దమ్ము చెన్నకేశయ్య కొటికల చిన్న బాదుర్ల ఉమ్మడి ప్రకాశం జిల్లా మాల జేఏసీ ప్రధాన కార్యదర్శి కొటికల బాలబాదుర్ల, తెలుగుదేశం పార్టీ నాయకులు పెరుమాల బాల చెన్నయ్య, కోటపాటి శేషయ్య, లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ కనిగిరి కన్వీనర్ దమ్ము వెంకటేష్ దమ్ము రామానాయుడు, కనిగిరి నియోజకవర్గం ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సహాయ కార్యదర్శి దమ్ము శ్రీనివాసులు, దమ్ము బాలచంద్రుడు, శెట్టి వెంకట రామచంద్రయ్య, శెట్టి ఇజ్రాయిల్, కొటికల వెలుగొండయ్య, దమ్ము వరప్రసాద్, పెరుమాళ్ళ విజయ్ కిరణ్, కొటికల తిరుపతిరావు, కొటికల నారాయణరావు, కోటికల కొండయ్య, కొటికల బాలకేశవ, కొటికల బాలచంద్రుడు, కొటికల బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అన్నసంతర్పణ ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల పట్టణం లో కొలువై ఉన్న శ్రీ మత్సుందర వల్లి రాజ్యలక్ష్మి సమేత క్షీర భావనారాయణ స్వామి వార్ల 1432వ నవాహ్నిక వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం కళ్యాణ మహోత్సవం, సాయింత్రం రథోత్సవం పురస్కరించుకుని భాజపా నేత అన్నం సతీష్ ఆధ్వర్యంలో షుమారు 13000 మందికి దేవస్థానం వద్ద ఏర్పాటు చేసిన అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు , భాజపా నేత అన్నం సతీష్ ప్రభాకర్, భాజపా జిల్లా అధ్యక్షుడు బంగారుబాబు, యార్లగడ్డ లక్ష్మీనారాయణ, జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, గురుస్వామి కోటికం సుబ్బారావు, బాబూ నాగేంద్ర, నెమలికంటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## యానాదులతో వెట్టిచాకిరిపై స్పందించిన కలెక్టర్



సూర్యా ప్రతినిధి బాపట్ల: రేపల్లె నియోజకవర్గ బొబ్బర్లంక గ్రామం విశ్వరం యానాది మత్స్య కారులకు న్యాయం చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బొబ్బర్లంక యానాది మత్యకార కుటుంబాలకు చెందినవారు తమ కుటుంబాలను వెట్టి చాకిరీ నుండి ముక్తి చేయాలని కోరుతూ అర్జీలు ఇచ్చారన్నారు. యానాది మత్స్యకార కుటుంబాలకు చెందిన మైనర్లను, చిన్న పిల్లలను కూలి పనులు తీసుకువెళ్లి పెట్టి చాకిరీ చేయిస్తున్నారని తమకు సరైన కూలీలు, వసతులు కల్పించడం లేదని వారు తెలియజేశారన్నారు. రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి, డివిజనల్ పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు.

## నూకాలమ్మకు ప్రత్యేక పూజలు చేసిన శివప్రసాద్



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: మండలంలోని ఆరేపల్లి గ్రామంలో వే చేసి ఉన్న గ్రామ దేవత నూకాలమ్మ తల్లి తిరుణాళ్ల సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ తిరుణాళ్ల మహోత్సవం లో రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ పాల్గొని గ్రామదేవత నూకాలమ్మ అమ్మవారికి పసుపు కుంకుమ చీర అందించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ, జనసేన సమన్వయ కర్త మత్తి భాస్కర్, పూషాడాపు చంద్రచటర్జీ , జనసేన మండల పార్టీ అధ్యక్షులు దుళ్ల సురేష్, ఉదయ్ కృష్ణ, మైల నరేష్, మొఖమాటం పృథ్వి, టీడీపీ నాయకులు చక్రవర్తి, షాజాద్, లుక్కా గుడారంకయ్య, నల్లపాటి యల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు నిధులు మింగేసారని నిరసన



పామూరు, మేజర్న్యూస్: పట్టణ మేజర్ పంచాయతీ పరిధిలోని గోపాలపురం గ్రామంలో పలు గ్రూపులకు చెందిన డ్వాక్రా గ్రూప్ నిధులు గోల్మాల్ జరిగిన విషయంపై పొదుపు మహిళలు నిరసన తెలిపారు. సోమవారం వెలుగు కార్యాలయం వద్ద గోపాలపురం గ్రామానికి చెందిన పలు డ్వాక్రా మహిళలు నిరసన తెలియజేసి ఏపీఎం గంటా విద్యాసాగర్ ను కలిసి వివరించారు. గ్రూపు సభ్యులకు తెలియకుండా విఓఏ నిధులు దారి మళ్లిన విషయంపై విచారణ జరిపి నిధులు రికవరీ చేయించి గ్రూపు మహిళలకు న్యాయం చేయాలని కోరారు.

## వైశాఖ పూర్ణిమ సందర్భంగా 334వ గాయత్రి హవనం



భట్టిప్రోలు, మేజర్న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత హేమ వితలేశ్వర స్వామి వారి దేవస్థానంలో వైశాఖ పూర్ణిమ సందర్భంగా 334వ గాయత్రి హవనం నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు అల్లం వెంకటేశ్వరరావు తెలిపారు. సోమవారం గాయత్రి హోమం అనంతరం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుత యుద్ద పరిస్థితులు మన దేశానికి అనుకూలంగా ఏర్పడడానికి,దేశ రక్షణకు అంకితమైన మన వీర జవాన్ల యొక్క మనోబలం అభివృద్ధి కావడానికి,దేశాన్ని ఆవరించియున్న అవాంఛనీయ ప్రవృత్తులు అంతం కావాలన్నారు. ఆవిధంగా భావన చేస్తూ అరిష్ట నివారణార్థం ప్రత్యేక ఆహుతులు గాయత్రీ పరివార్ సభ్యుల చేత బాలా త్రిపుర సుందరి మహిళా సమాజం వారిచే ఇవ్వబడినవన్నారు. ఈ విశేష ఆహుతులు మహ రుద్రునికి సమర్పించాలని గాయత్రీ పరివార్ వ్యవస్థాపకులు రామశర్మ ఆచార్య వారు తమ గ్రంథాలలో తెలియజేసి ఉన్నారన్నారు. ఆ అరిష్ట నివారణ ఆహుతి ద్వారా మన దేశ ప్రజలకు ఉజ్వల భవిష్యత్తు కలుగజేయవలసిందిగా ఆ మహా రుద్రునికి ఆహుతులు సమర్పించామని వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా తెలిపారు.

## తొలి సామాజిక విప్లవకారుడు గౌతమ బుద్ధుడు



బాపట్ల, మేజర్న్యూస్: మానవులలో కుల ఆధిపత్యాన్ని గౌతమ బుద్ధుడు తీవ్రంగా వ్యతిరేకించాడు. మానవులందరూ సమానులేనని ఆయన నిర్ద్వందంగా ప్రకటించారు. సమాజంలోని మూఢ ఆచారాలు ,అంధ విశ్వాసాలపై గళమెత్తాడు. పీడిత జనుల విముక్తిని ఆయన కాంక్షించారు. ఆ విధంగా బుద్ధుడు తొలి సామాజిక విప్లవ కారుడు అయ్యారని అన్నారు బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు. బుద్ధ జయంతి సందర్భంగా సోమవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు మాట్లాడుతూ మానవులలో కుల ఆధిపత్యాన్ని గౌతమ బుద్ధుడు తీవ్రంగా వ్యతిరేకించాడు. మానవులందరూ సమాను లేనని ఆయన నిర్ద్వందంగా ప్రకటించారు. సమాజంలోని మూఢ ఆచారాలు, అంధ విశ్వాసాలపై గళమెత్తాడు. ఆ విధంగా బుద్ధుడు తొలి సామాజిక విప్లవకారుడు అని ప్రజల భాష అయిన పాళీ భాషను ప్రచార మాధ్యమంగా ఎన్నుకున్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటివి భావనలకు తొలిసారిగా ఆయన ప్రాణం పోశారు. హేతువాద దృష్టితో సమాజంలోని సంక్షోభాన్ని ఆయన పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ సలీమా, వివిధ విభాగాల ఇంజనీర్లు కోటేశ్వర రావు, నీలిమ, భార్గవి, శాయి శ్రీనివాస్, మణికంఠ, శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు అవసరం



అద్దంకి మేజర్ న్యూస్. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతగానో దోహదపడతాయని రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో రోటరీ క్లబ్ కోశాధికారి మలాది శ్రీనివాసరావు 48 వ వివాహ వార్షికోత్సవము, వేలమూరి పాడు రోడ్డు లోని పంచ ముఖ ఆంజనేయ స్వామి గుడి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు, పద్మావతి దంపతులకు శుభాకాంక్షలు తెలిపి, అక్కడ రోటరీ క్లబ్ నూతనంగా ఏర్పాటు చేయబోయే పార్క్ లో రోటరీ సభ్యులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, షేక్ మహమ్మద్ రఫీ, డాక్టర్ ఫణింద్ర బాబు, డాక్టర్ దేవపాలన, విద్వాన్ చంద్రమౌళి, సందిరెడ్డి శ్రీనివాసరావు, పుట్టం రాజు శ్రీరామచంద్రమూర్తి, గాడేపల్లి దివాకరదత్తు, అద్దంకి లేవి ప్రసాద్, అలహరి హరి ప్రసాద్, ఊటుకూరు రామకోటేశ్వరావు, పువ్వాడ రామకోటేశ్వరావు, కొల్లి సురేంద్ర బాబు, మన్నం త్రిమూర్తులు, నరసింహ రావు, అంజాద్ భాషా, పసుపులేటి ఆంజనేయులు, నాగయ్య, దొడ్డపనేని భాస్కరావు, గడ్డమడుగు ఆంజనేయులు, సుబ్రహ్మణ్యం, శివ కుమారి, శ్రీలక్ష్మి, భువనేశ్వరి, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ప్రారంభమైన శ్రీగుండీ పార్వతీ అమ్మవారి తిరునాళ్ళు

భట్టిప్రోలు, మేజర్న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని రుద్ర భూమిలో వెలసియున్న శ్రీ గుండీ పార్వతి అమ్మవారి దేవాలయ నిర్మాణ పదవ వార్షికోత్సవం సోమ వారం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీ గుండి పార్వతి అమ్మవారి సేవా కాపు సంఘం సభ్యుల పర్యవేక్షణలో ఉదయం అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుంకుమ పూజ జరిపించారు మధ్యాహ్నం అమ్మవారి ఘటం కుండను ఊరేగింపుగా,పసుపు బండ్లతో గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవం ఆద్యంతం కనక తప్పెట్లు మేళ తాళాలతో భక్తులు మహిళలు యువకులు అధిక సంఖ్యలో పసుపు బండ్ల వెంట పాల్గొన్నారు.రెండవ రోజు మంగళవారం అమ్మవారికి చద్ది నైవేద్యాలు ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయన్నారు. దేవస్థానం వద్ద విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## వైభవంగా ప్రసన్నాంజనేయునికి లక్ష తమలపాకుల పూజ



అద్దంకి, మేజర్న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో సోమవారం స్వామివారికి లక్ష తమలపాకుల పూజ అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రాతఃకాలు సుప్రభాతం, గోపూజ, బిందెతీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం అలంకరణ తదుపరి వేద పండితులు అర్చకులు ఉభయ దాతలు వేదస్వస్తి మంగళవాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ చేశారు. వినాయక స్వామి, సుబ్రహ్మణ్య స్వామి వారికి జీవధ్వజ ఉష్ణవాహనానికి నారికేళఫల సమర్పణ తదుపరి గణపతి పూజ ఋత్విక్వరుణ తదనంతరం 11 ఆవృత్తములుగా దేవస్థానం వేదపండితులు, అర్చకులు లక్ష తమలపాకుల పూజ కార్యక్రమము నిర్వహించారు. తదనంతరం స్వామివారికి మహానివేదన పంచహారతులు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉభయదాతలుగా గుంటూరుకు చెందిన న్యూమార్నింగ్ స్టార్ ట్రావెల్స్ అధినేత పొనకాల శ్రీనివాసరావు యశోద దంపతులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పూజ అనంతరం దేవస్థానం వేదపండితులు, అర్చకులు ఉభయదాతలను భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ సహాయ కమిషనర్ తిమ్మా నాయుడు నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## తప్పు చేసిన వారికే రెడ్ బుక్

శ్రీహర్షిణీ ఇంజనీరింగ్, టెక్నాలజీ మహిళా కళాశాలను మంత్రి గొట్టిపాటి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పలు అంశాలపై ఆయన ముచ్చటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రాజకీయ అవగాహన కలిగి ఉండాలని వారికి సూచించారు. రాజకీయ చైతన్యంతోనే సమాజంలో మార్పు సాధ్యమని, విద్యార్థులతోనే అది కార్యరూపం దాల్చుతుందని మంత్రి స్పష్టం చేశారు. విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఎటువంటి విద్యుత్ ఛార్జీలను పెంచలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇకపైనా విద్యుత్ ఛార్జీలను పెంచబోమన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి స్వలాభం కోసం, అధికార దుర్వినియోగంతో విద్యుత్ శాఖ ను సర్వనాశనం చేశారని మండిపడ్డారు. యాక్సిస్ ఎనర్జీ యూనిట్‌కు రూ. 5.12లకు గత ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ ఒప్పందాన్ని సవరించి రూ. 4.60లకే యూనిట్ విద్యుత్ సరఫరా చేసేలా ఒప్పందం చేసుకున్నామని ఆయన అన్నారు. ప్రజలపై ఎక్కువ భారం పడకుండా వారికి తక్కువ ధరకే విద్యుత్‌ను అందించాలనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా అధిక విద్యుత్ వినియోగ సమయంలో యూనిట్ రూ. 4.60కే లభిస్తుందని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా విద్యుత్ ఛార్జీలను పెంచకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించేలా ముందుకు వెళ్తున్నామని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే విధంగానే విద్యుత్ ఒప్పందాలు చేసుకుంటున్నట్లు మంత్రి వెల్లడించారు. అందులో భాగంగానే సీఎం చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులకు పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ప్రజలు స్వేచ్ఛగా తిరిగే ప్రజాస్వామ్య ప్రభుత్వమన్నారు. కూటమి ప్రభుత్వంపై జగన్ మోహన్‌రెడ్డి పదేపదే బురద జల్లేందుకు ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు.

# కష్టానికి దక్కిన గౌరవం

### జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌కు రాష్ట్ర స్థాయి పదవి
### ఏపి లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ఛైర్మన్‌గా రియాజ్ నియామకం
### ఉమ్మడి ప్రకాశం జనసైనికుల్లో హర్షం, ఒంగోలులో సంబరాలు






ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌ను రాష్ట్ర నామినేటెడ్ పదవి వరించింది. కష్టానికి తగిన ప్రతిఫలంగా రాష్ట్ర పదవి కేటాయించి పార్టీ గౌరవించింది. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ ఛైర్మన్‌గా ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ నియమించింది. దీంతో ప్రకాశం జనసేన శ్రేణుల్లో హర్షం వ్యక్తమైయ్యింది. పదవి రావడంపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు షేక్ రియాజ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పదవి రావడంపై షేక్ రియాజ్‌కు అభినందనలు వెల్లువెత్తాయి.

**ఒంగోలులో సంబరాలు**

ఒంగోలులోని జనసేన పార్టీ కార్యాలయంలో వీర మహిళ విభాగం ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్ ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమితులైన సందర్భంగా కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చిట్టెం ప్రసాద్, ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, కృష్ణ పెన్నా ప్రాంతీయ కమిటీ సభ్యురాలు బొందిల శ్రీదేవి, ఒంగోలు నగర జనసేన పార్టీ ఉపాధ్యక్షులు పిల్లి రాజేష్ పాల్గొన్నారు.

## కూటమిలో కక్ష సాధింపు ఉండదు

మీడియాతో మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం లేదని, కూటమి కూటమి ప్రభుత్వం ఎవరి పైన కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం లేదని తెలిపారు. తప్పు చేసిన వారిపైనే చట్టపరంగా చర్యలు ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. గత వైసీపీ హయాంలో రాజారెడ్డి రాజ్యాంగం నడిచిందని, పోలీసుల్ని అడ్డం పెట్టుకొని టీడీపీ నేతలను కనీసం బయటకు కూడా రానివ్వలేదన్నారు. సాక్షాత్తు రాష్ట్ర శాసనసభలోనే వైసీపీ ఎమ్మెల్యేలు తనపై దాడి చేశారని మంత్రి డోలా అన్నారు. గత 5 ఏళ్ళు వైసీపీ నేతలు చేసిన పాపాలు, మోసాలకు ప్రజలు ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెప్పారని మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# జిల్లాను ప్రగతిపథంలో నడిపిద్దాం

**మొదటి పేజీ తరువాయి** పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదన్నారు. తొలుత ఉపాధి హామీ పథకం ద్వారా అమలు జరుగుచున్న పనుల పురోగతిపై చర్చించడం జరిగిందని, ఉపాధి లేని పేద వర్గాల ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా కచ్చితంగా ఉపాధి కల్పించడంతో పాటు జరుగుచున్న పనులు సత్వరం పుర్తిచేసేలా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఎక్కడా ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడరాదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, అందుకనుగుణంగా వేసవిలో సురక్షిత త్రాగునీటి సరఫరాపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి జిల్లాలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వ సహకారం కూడా ఉంటుందని మంత్రి తెలిపారు.

**సమన్వయంతో అభివృద్ధి: మంత్రి స్వామి**

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ జిల్లాను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు కలసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించిన అంశాలను పూర్తి చేసేలా కృషి చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల తాగునీటి అవసరాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లాలో ఫారం పాండ్స్ నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపడుతున్నట్లు తెలిపారు. మూగ జీవాలకు కూడా త్రాగునీటిని అందించే లక్ష్యంతో ఉపాధి హామీ పథకం కింద పశువుల నీటి తొట్లెల నిర్మాణాలను జిల్లాలో చేపట్టినట్లు మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి తెలిపారు.

**ఉపాధి హామీ పనులు ముమ్మరం: కలెక్టర్**

జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో పంచ ప్రాధ్యానత కింద ఉపాధి హామీ పథకం పనులు ముమ్మరంగా జరుగుచున్నవని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించిన అంశాలను పరిగణలోకి తీసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

**తాగునీటి ఇబ్బందులు రానివ్వొద్దు: మాగుంట**

ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు ఉపాధి హామీ పనులు క్షేత్ర స్థాయిలో పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. పట్టణ నగర ప్రాంతాలల్లో ఖాళీగా ఉన్నటువంటి స్థలాలను అభివృద్ధి చేయుటకు నేషనల్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కార్పొరేషన్ వారిచే పరిశీలన చేయించడం జరుగుచున్నదని తెలిపారు.

**పాకల బీచ్‌ను అభివృద్ధి చేయాలి: దామచర్ల సత్య**

ఎపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లాలో నీటి వనరులు లేని నియోజక వర్గం కొండపి నియోజకవర్గమని, ఈ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి రక్షిత మంచినీటి పథకాలను అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాకల బీచ్‌ను అభివృద్ధి చేయాలని అలాగే సింగరాయకొండ, టంగుటూరు, సురారెడ్డిపాలెం వద్ద ఆర్‌ఓబి నిర్మాణాలకు చర్యలు చేపట్టాల్సిన అవసరం వుందని తెలిపారు.

**ఉప్పు నీటిగా మంచి నీటి వనరులు: నూకసాని**

రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ డా. నూకసాని బాలాజీ మాట్లాడుతూ బింగినిపల్లి చెరువు పరిధిలో ఆక్వా సాగు ఎక్కువగా జరుగుచున్నందున మంచినీటి వనరులు ఉప్పు నీటిగా మారుతున్నాయని, దీనిపై అవసరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం వుందని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

**రైతన్నలను ఆదుకోవాలి: ఎమ్మెల్సీ తూమాటి**

శాసన మండలి సభ్యులు త్రూమాటి మాధవరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం అన్నీ పంటల్లో గిట్టుబాటు ధరలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**అర్హు లందరికి ఇళ్ల పట్టాలు ఇవ్వాలి: దామచర్ల**

ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ ఒంగోలు నగర ప్రజలకు సురక్షిత తాగునీటి సరఫరాతో పాటు అమృత్ పథకం కింద చేపట్టిన పనులు సత్వరం పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. గత ప్రభుత్వం హయాంలో 23,636 మందికి ఇంటి పట్టాలు ఇవ్వడం జరిగిందని, అందులో సుమారు 13 వేల మంది లబ్దిదారులను అనర్హులుగా అధికారులు గుర్తించడం జరిగిందన్నారు. అనర్హులను తొలగించి అర్హులైన వారికి ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఇంటి పట్టాలు ఇవ్వాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

**కరువు మండలాలుగా ప్రకటించాలి: ముత్తుముల**

గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలోని 6 మండలాలలో 3 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిందని, మిగిలిన 3 మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రీ సర్వే జరిగిన గ్రామాల్లో ఆర్‌ఎస్‌ఆర్ కంటే వెబ్ ల్యాండ్‌లో తక్కువ భూమి నమోదు కావడం జరిగిందని, దీనిపై రెవెన్యూ అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం వుందన్నారు. కొమరోలు మండలంలో ఆర్‌ఆర్ ప్యాకేజి కింద అర్హత లేకుండానే కొంతమంది అక్రమంగా 7 కోట్ల రూపాయలు లబ్దిపొందారని, దీనిపై సమగ్రంగా విచారణ చేయాల్సిన అవసరం వుందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

**నీటి సమస్య రాకుండా చూడాలి: కందుల**

మార్కాపురం శాసన సభ్యులు కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం జిల్లాలో చాలా గ్రామాల్లో ప్రజలు త్రాగు నీటికి ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని చోట్ల బోర్లు మరమత్తులు గురి కాగా, మరి కొన్ని చోట్ల పైప్ లైన్లు దెబ్బతిన్నాయని, వీటికి తక్షణం మరమత్తులు చేపట్టాల్సిన అవసరం వుందని శాసన సభ్యులు సమావేశంలో ప్రస్తావించడం జరిగింది. గతంలో ప్రజల త్రాగునీటి అవసరాలకు నీటిని రవాణ చేయడం జరిగిందని, వాటికి సంబంధించిన బిల్లులు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. తర్లుపాడు మండలంలో జరిగిన రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీల పరిష్కారంలో సంబంధిత అధికారులు అలసత్వం ప్రదర్శించడం జరిగిందని, దీనిపై సమగ్ర విచారం చేయాల్సిన అవసరం వుందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

**పని చేయని రక్షిత మంచి నీటి పథకం: బీఎన్ విజయకుమార్**

ఎస్.ఎస్.పాడు శాసన సభ్యులు బి.ఎన్ విజయ కుమార్ మాట్లాడుతూ నాగులుప్పలపాడు రక్షిత మంచినీటి పథకం గత 10 రోజుల నుండి పనిచేయడం లేదని, సత్వరం పనిచేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

**అమృత్ కింద పూర్తి చేయాలి: బూచేపల్లి**

దర్శి శాసన సభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా అవసరమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం వుందని, అమృత్ పథకం కింద చేపట్టిన పనులు పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది.

**ఉపాధి అమలు చేయాలి: ఉగ్రనరసింహారెడ్డి**

కనిగిరి శాసన సభ్యులు డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ కనిగిరి మునిసిపాలిటి పరిధిలో మూడు గ్రామాలు విలీనం కావడం జరిగిందని, ఆయా గ్రామాలలో ఉపాధి హామీ పనులు అమలు చేయాల్సిన అవసరం వుందని ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. నియోజకవర్గపరిధిలోని రక్షిత మంచి నీటి పథకాలకు సంబంధిన మోటార్లు తరచూ మరమత్తులకు గురికావడంతో ప్రజలు త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్నారని, వాటి స్థానంలో కొత్త మోటార్లు ఏర్పాటుచేయాల్సిన అవసరం వుందని శాసన సభ్యులు, ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

**బిల్లులు చెల్లించాలి: తాటిపర్తి చంద్రశేఖర్**

యర్రగొండపాలెం శాసన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో తాగునీటి సమస్య ఎక్కువగా వుందని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామాల్లో సర్పంచుల తీర్మానాలు లేకుండా ఉపాధి పనులు చేపట్టినట్లు శాసన సభ్యులు, ఇంచార్జి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. గతంలో ప్రజల త్రాగునీటి అవసరాలకు నీటిని రవాణ చేయడం జరిగిందని, వాటికి సంబంధించిన బిల్లులు వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

**వీరజవానులకు ఘన నివాళి**

తొలుత ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్‌లకు నివాళులు అర్పిస్తూ మంత్రులు, అధికారులు, ప్రజాప్రతినిధులు రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఈ సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్ జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# అద్దంకి వాసులకు అందుబాటులో ఆర్థో సేవలు

అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి పట్టణంలో వర్ణిక ఆర్తో స్కిన్ మరియు ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు ద్వారా అద్దంకి వాసులకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి వచ్చాయని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. పట్టణంలోని రాంనగర్ సమీపంలోని శ్రీనగర్ వద్ద వర్ణిక ఆర్థో స్కిన్ మరియు ట్రామా కేర్ సెంటర్ ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ, రాష్ట్రీయ రహదారులతో అనుసంధానంగా ఉన్న అద్దంకి పరిసరాల్లో ప్రమాదాలు సంభవించినపుడు గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఒంగోలు, నరసరావు పేట తీసుకెళుతున్నామన్నారు. ఎముకలు, కీళ్ల వైద్యుల ఆసుపత్రి అద్దంకిలో అందుబాటులోకి రావటం పట్ల ఎంతోమందికి సకాలంలో వైద్యసేవలు అందుబాటులోకి





వచ్చాయన్నారు. వైద్యులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ సుస్మిత లను అభినందించారు. స్థానిక వైద్యులు డాక్టర్ గొట్టిపాటి సత్యనారాయణ, డాక్టర్ ఫణీంద్ర బాబు, ఆర్ఎంపి వైద్యులు వలి, తెదేపా నేతలు పాల్గొన్నారు.

**అద్దంకి సమస్యలు పరిష్కరిస్తా...**

ప్రాధాన్యతా క్రమంలో అద్దంకి సమస్యలు పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నానని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అద్దంకిలో రెవిన్యూ డివిజన్ కార్యా లయం ఏర్పాటుకు సంబందించిన దస్త్రం ప్రభుత్వంలో ఉందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. అనంతరం పొదుపు మహిళలు సమస్య విషయమై వెలుగు పీడీతో మా ట్లాడారు. పలువురు స్థానికుల సమస్యలను పరిష్కరించారు.



## భట్టిప్రోలులో విరబూసిన మే పుష్పం

భట్టిప్రోలు,మేజర్ న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని విఠలేశ్వర నగర్ లో నివాసం ఉంటున్న సిపిఐ నాయకులు గొట్టుముక్కల బాలాజీ పెరటి తోటలో మే పుష్పం సోమవారం విరగ బూసింది. గత సంవత్సరం మే లో వికసించవలసిన పుష్పం జూన్ నెలలో వికసించి ంది. ఈ ఏడాది మాత్రం మే నెలలోనే పుష్పం విరగ బూసింది.

## డాక్టరేట్ పొందిన ఆంగ్ల అధ్యాపకులు రాజేష్ పేర్లి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం మార్పుచెన్నాయి వారి పాలెంకు చెందిన రాజేష్ పేర్లీ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆంగ్ల విభాగం నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. "పేయిత్ జస్టిస్– సోషియో – పొలిటికల్ రిపార్మ్స్ – ఏ కంపారిటివ్ స్టడీ ఆఫ్ మార్టిన్ అండ్ మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ అనే అంశంపై పార్మర్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ పటెటి పర్యవేక్షణలో అధ్యాయనం చేశారు. వర్సిటీ రీసెర్చ్ సెల్ కో–ఆర్డినేటర్ ఆచార్య పి.సుధాకర్ రాజేష్‌కు పీ హెచ్ డి ప్రధానం చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ సందర్భంగా ఆంగ్ల విభాగాధిపతి ఆచార్య బి. కరుణ , ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, వివిధ విభాగాల ఆచార్యులు, పలువురు ప్రముఖులు రాజేష్ పేర్లిని అభినందించారు. రాజేష్ పేర్లి ప్రస్తుతం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల గుంటూరులో ఆంగ్ల ఆధ్యాపకునిగా పని చేస్తున్నారు. ఈ సంధర్భంగా యాజ మాన్యం అధ్యాపక బృందం అభినంధనలు తెలియజేశారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి గొట్టిపాటి



అద్దంకి, మేజర్‌న్యూస్: అద్దంకి కొరిశపాడు మండలాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం వెళ్లి పరామర్శించారు. పట్టణంలోని 5వ వార్డులో నివాసముంటున్న తెదేపా నేత గార్లపాటి శ్రీనివాసరావు మాతృమూర్తి మహాలక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం వారి నివాసానికి వెళ్లి మహాలక్ష్మమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదే విధంగా కొరిశపాడు మండలం కుర్రవానిపాలెం కు చెందిన వజ్జా సీతారామయ్య, అదే గ్రామానికి చెందిన నాదెండ్ల వెంకట రత్నం ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న మంత్రి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మంత్రి వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు.

# ప్రజలందరూ సంతోషాలతో ఉండాలి: మంత్రి ఆనం





బాపట్ల మేజర్ న్యూస్: భావనారాయణ స్వామి ఆశీస్సులతో దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం స్వామివారి రథోత్సవ కార్యక్రమం ను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ముందుగా బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యుడు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రత్యేక ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కు పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. రథోత్సవ కార్యక్రమం ప్రారంభించిన సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ బాపట్లలో కొలువైన శ్రీ మత్యుందర వల్లీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి 1432వ బ్రహ్మోత్సవాలలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. భావనారాయణ స్వామి నవాహనిక వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 4వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరుగునున్నాయని తెలిపారు. భావనారాయణ స్వామి కొరకు 1.50 లక్షల ఖర్చుతో నూతన రధాన్ని తయారు చేయడం జరిగిందని అన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 9వ రోజు సోమవారం శ్రీ మత్సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామివారి కల్యాణ మహోత్సవం అనంతరం నూతన దివ్యరథంలో నగరోత్సవం నిర్వహించడం శుభ పరిణామం అని అన్నారు. భావనారాయణ స్వామి కొలువైన బాపట్లలో నివసించే ప్రజలందరూ ఎంతో ధన్యులని అన్నారు. స్వామి వారి ఆశీస్సులతో దేశ,రాష్ట్ర ప్రభుత్వాలు సుభిక్షంగా ఉండాలని కోరారు. స్వామివారి దివ్య రథ నగర ఉత్సవంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, చీరాల శాసనసభ్యులు ఎం.ఎం కొండయ్య, జనసేన పార్టీ బాపట్ల సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, గుడి వంశపారపర్య ధర్మకర్త రమణ బాబు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రులను కలసిన డిసిఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, విద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్‌లను ప్రకాశం జిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్



శ్యామల కాశిరెడ్డి కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డితో కలిసి సోమవారం ఒంగోలులో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. తనను డిసిఎంఎస్ ఛైర్మన్ నియమించేందుకు సహకరించినందుకు కృత్ఞతలు తెలియజేశారు. ఆయన వెంట టీడీపి నాయకులు నారపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.

# అర్జీదారుల సమస్యలను పరిష్కరించాలి: ఎస్పీ



సూర్యా ప్రతినిధి బాపట్ల: అర్జీదారుల సమస్యలను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ దూడి పోలీస్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించారు. వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్జీదారుల సమస్యలను చట్టపరిధిలో విచారించి సంతృప్తికర రీతిలో పరిష్కారం చూపాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీలు ఇతర సమస్యలపై 63 మంది అర్జీదారులు వారి సమస్యలను ఎస్పీకి విన్నవించుకున్నారు. బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం ఇంటూరు గ్రామానికి చెందిన దివ్యాంగురాలైన పోతుపాలేపు నాగరాజ (38) తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చిందని. అధికారుల ద్వారా విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ స్వయంగా ఆమె వద్దకే వెళ్ళి సమస్యను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారికి ఫోన్ చేసి చట్ట పరిధిలో విచారించి త్వరిత గతిన సమస్యను పరిష్కరించి బాధితురాలికి న్యాయం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ఐ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గాయపడిన సైనికుడుకు నివాస స్థలం



సూర్య ప్రతినిధి బాపట్ల: బాపట్ల మండలం ఈస్ట్ బాపట్ల రెవెన్యూ గ్రామ పరిధి ప్రభుత్వ భూమిలో 0.06 సెంట్లు నివాస స్థలంను ఇండో చైనా యుద్ధంలో గాయ పడిన కేసన తాతయ్యకు మంజూరు చేసి జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి చేతుల మీదుగా ఇంటి స్థల ము పట్టాను తాతయ్య భార్య అలివేలమ్మ కు అందజేశారు. ఆర్డిఓ గ్లోరియా, తహసిల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు ఆనం, డోలాను కలసిన బిళ్లా చెన్నయ్య

ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా సమీక్ష సమావేశానికి ఒంగోలు వచ్చిన ఇంచార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిని, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోల బాల వీరాంజనేయ స్వామిని, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రకాశం జిల్లాకు రావలసిన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ రిలీఫ్ ఫండ్ బకాయిలు ఐదు కోట్ల 50 లక్షలు వెంటనే విడుదల చేయాలని కోరారు. ప్రకాశం జిల్లాలో







ఎస్సీ ఎస్టీ స్పెషల్ గ్రీవెన్స్ ప్రతినెల ఒకసారి డివిజన్ వారీగా జరపాలని మంత్రికి వినతి పత్రం సమర్పించారు.

## రథోత్సవంలో కోన

బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల వైఎస్ఆర్సిపి సమన్వయకర్త కోన రఘుపతి భావనారాయణ స్వామి రథోత్సవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.బాపట్ల పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీమత్ సందరవల్లి రాజ్యలక్ష్మి సమేత క్షిర భావన్నారాయణ స్వామి అమ్మవార్ల 1432 వ నవాహన్నిక బ్రాహ్మోత్సవలలో భాగంగా సోమవారం ఉభయ దేవేరులతో కళ్యాణ మహోత్సవం ముగించుకుని సాయంత్రం నూతనం గా నిర్మించబడిన దివ్య రథం పైన భక్తులకు కన్నుల పండుగగా దర్శనమిస్తూ ఊరేగింపుగా రథం బజారు నుండి వ్యవసాయ కళాశాల రోడ్డులోని కాలేజ్ రోడ్డు శ్రీ



సువర్చలా సమేత ప్రసన్న ఆంజనేయ స్వామి వారి దాక జరిగిన రథోత్సవంలో బాపట్ల నియోజకవర్గ వైయస్సార్సీపీ సమన్వయకర్త కోన రఘుపతి, చేజర్ల నారాయణరెడ్డి, కాగిత సుధీర్ బాబు, కుర్ర రాంబాబు, యువజన నాయకుడు ఆట్ల ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులను బయ్యర్లు ఆదుకోవాలి




లాభ,నష్టాలతో సంబంధం లేకుండా పొగాకును కొనుగోళ్ళు చేయాలి

- పొగాకు రైతులకు అండగా కూటమి ప్రభుత్వం
-ప్రత్యేక సమావేశంలో రాష్ట్రవిద్యుత్ శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్
- లోగ్రేడ్ పొగాకును కూడా కంపెనీలు కొనుగోలు చేయాలి
- రాష్ట్ర మంత్రి డాక్టర్ డోల శ్రీబాలవీరాంజనేయస్వామి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : పొగాకు రైతులలో నెలకొన్న ఆందోళనను తొలగించేలా వారి పంటను కంపెనీలు కొనుగోలు చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సాగు ఖర్చులు పెరిగినందున ఈ కష్టకాలంలో రైతులను ఆదుకునే భాద్యత కంపెనీలు కూడా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. పొగాకు కొనుగోళ్ళు జరుగుతున్న తీరు, ధరలపై సోమవారం మంత్రి గొట్టిపాటి, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా, పొగాకు బోర్డ్ చైర్మన్ యశ్వంత్ కుమార్, ఎగ్జిక్యుటివ్ డైరెక్టర్ విశ్వశ్రీ, జాయింట్ కలెక్టరు ఆర్. గోపాలకృష్ణలు జిల్లాలోని ప్రజాప్రతినిధుల సమక్షంలో పొగాకు కొనుగోలు కంపెనీల ప్రతినిధులు, రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ ఈ సంవత్సరం పంట దిగుబడితోపాటు సాగు ఖర్చులు కూడా పెరిగాయన్నారు. అంతర్జాతీయంగాను పొగాకు ఉత్పత్తి పెరిగిందన్నారు. ఈ పరిస్థితులలో రైతులకు ఎలాంటి నష్టం జరుగకుండా కొనుగోళ్ళు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని గ్రేడ్‌ల పొగాకును కొనుగోలు చేయాలని చెప్పారు. ఇకపై పొగాకు కొనుగోలు జరుగుతున్న తీరును వేలం కేంద్రాలను సందర్శించి ప్రజాప్రతినిధులు, బోర్డ్ అధికారులు పరిశీలిస్తారన్నారు. మంత్రి స్వామి మాట్లాడుతూ హై గ్రేడ్‌తో పాటు మీడియం, లోగ్రేడ్ పొగాకును కూడా కొనుగోలు చేయాలని చెప్పారు. సెస్ ప్రతిపాదన కూడా వద్దన్నారు. ప్రస్తుత పరిస్థితులలో మార్క్ ఫెడ్ జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితి లేదన్నారు. బోగాకు బోర్డ్ పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. వెల్లంపల్లితో పాటు ఒంగోలు - 1,2 కేంద్రాలలో నోబిడ్స్ ఎక్కువగా ఉన్నాయన్నారు. హై గ్రేడ్‌తో పాటు లోగ్రేడ్ పొగాకును కూడా కంపెనీలు కొనుగోలు చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డా. నూకసాని బాలాజీ, రైతు మిషన్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, దర్శి, వైపాలెం నియోజకవర్గ ఇంచార్జులు గొట్టిపాటి లక్ష్మి, ఎరిక్షన్ బాబు, డిఆర్వో బి.చినఓబులేసు, సబ్ కలెక్టరు సహదిత్ వెంకట త్రివినాగ్, ఆర్డీవో లక్ష్మి ప్రసన్న, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## మంత్రి స్వామిని కలసిన సీతారామయ్య

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పునాయుడుపాలెం గ్రామంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామిని నూతనంగా నియమించబడిన ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ డాక్టర్ సీతారామయ్య మర్యాదపూర్వం కంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతారామయ్య మంత్రి డాక్టర్ స్వామికి శాలువాగప్పి పూల గుచ్ఛంతో సత్కరించారు. తనకు అవకాశం కల్పించిన మంత్రి డాక్టర్ స్వామికి సీతారామయ్య కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి డాక్టర్ స్వామి డాక్టర్ సీతారామయ్యకు అభినందన తెలుపుతూ ప్రకాశం జిల్లా కేంద్ర సహకార బ్యాంకును అభివృద్ధి చెందేలా కృషి చేయాలని తెలిపారు.

## ఏపీ లైవ్ స్టాక్ ఏజెన్సీ చైర్మన్ రియాజ్‌కు శుభాకాంక్షలు తెలిపిన జహీర్



పొదిలి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ లైవ్ స్టార్ట్ ఏజెన్సీ చైర్మన్‌గా నియమితులైన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ను సోమవారం పొదిలి జనసేన నాయకులు షేక్ జహీర్ (హల్ చల్ ) మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఈ సందర్భంగా ఖాదర్ జహీర్ ఆకాంక్షించారు.

## గ్రామాలభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే



చీరాల రూరల్, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో అన్ని గ్రామాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని చీరాల శాసనసభ్యులు మద్దులూరు మాలకొండయ్య అన్నారు. చీరాల మండలం గవినివారిపాలెంలో నూతన ఆర్వో ప్లాంట్ ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. చీరాల నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలలలో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టానన్నారు. ముఖ్యంగా గవినివారిపాలెంలోని నెలకొని ఉన్న సమస్యలను గ్రామస్తులందరూ సమన్యవంత పరిష్కరించుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, గవినివారిపాలెం గ్రామపార్టీ అధ్యక్షులు నక్కల వెంకటేశ్వర్లు (పండు), అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ పార్వతీ సమేత భీమలింగేశ్వరస్వామి తిరునాళ్ళ





### ప్రత్యేక పూజలు చేసిన యువనేత గొట్టిపాటి హర్షవర్ధన్

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యుత్ ప్రభలు

పంగులూరు, మేజర్‌న్యూస్: ఓం నమశ్శివాయ హర హర మహాదేవ అంటూ శివ నామస్మరణలతో పంగులూరులోని శివాలయ పరిసరాలు ప్రతిధ్వనించాయి. మండల కేంద్రం పంగులూరులోని శ్రీ పార్వతి సమేత భీమలింగేశ్వర స్వామి 21వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం రాత్రి స్వామివారి ఉత్సవ మూర్తిలను గ్రామోత్సవ నిర్వహించారు. శ్రీ పార్వతీ సమేత భీమలింగేశ్వరస్వామి వారిని పలు రకాల పుష్పాలతో విశేష రీతిలో అలంకరించి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. మహాన్యాసకపూర్వ రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై కూర్చొని స్వామి వారికి కల్యాణోత్సవం నిర్వహించారు. మంగళవారం స్వామివారి తిరుణాల సందర్భంగా దేవాలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. విద్యుత్ దీపాల వెలుగులో దేవాలయం మిరుమిట్లు గొలిపింది. అవధూత భక్తమండలి ఆధ్వర్యంలో ఏకాహం నిర్వహించారు. ఆలయ ఈవో ఉప్పలమర్తి శ్రీనివాసరావు, దేవస్థాన అర్చకులు, చందలూరు సునీల్‌శర్మ, కారంచేటి సాంబశివరావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. 54 మంది మహిళలతో శ్రీ దాస భారతీయ కళాక్షేత్రం అద్దంకి చెన్నుపల్లి నాగేశ్వరరావు శిష్య బృందం చేసిన కోలాట ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. తిరునాళ్ల సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి తనయుడు యువనేత గొట్టిపాటి హర్షవర్ధన్ దేవాలయం సందర్శించి స్వామివారికి అమ్మవారికి పూజలు నిర్వహించారు. గొట్టిపాటి హర్షవర్ధన్‌కు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. అర్చకులు హర్షవర్ధన్ బాబుకు స్వామివారి శేష వస్త్రాన్ని బహూకరించి ప్రసాదాన్ని అందించారు. తిరునాళ్ళ సందర్భంగా దేవాలయం తరఫున ఏర్పాటుచేసిన విద్యుత్ ప్రభ అలరించాయి. తెలుగుదేశం పార్టీ, గ్రామ తెలుగు యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ విద్యుత్ ప్రభ, సంగీత విభావరి అందరినీ అలరించింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రావూరి రమేష్, జాగర్లమూడి సుబ్బారావు (జై కేసి), బాచిన చౌదరి బాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు బాచిన త్రివేణి బాబు, పోతిన ప్రసాద్, కుర్రా వెంకట్రావు, కుక్క పల్లి ఏడుకొండలు, గరిమిడి జగన్మోహన్రావు, రాయిని రామకృష్ణ, వడ్డెంపూడి శ్రీకాంత్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించి పూజలు నిర్వహించారు.

# రేపు కె.వి.పాలెంలో ప్రసన్నాంజనేయస్వామి తిరునాళ్ళ



చీమకుర్తి,మేజర్‌న్యూస్:మండలంలోని కె.వి పాలెం గ్రామంలో 24వ వార్షిక శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల మహోత్సవం 14వ తేది బుధవారం అంగరంగ వైభవంగా జరగనుంది. స్వామివారి తిరుణాలకు భక్తులు భారీగా హాజరు కానుండడంతో, స్వామిని దర్శించుకు నేందుకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు శ్రీప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం కమిటీ నిర్వాకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. శ్రీ ప్రసన్నాంజ నేయ స్వామికి ఉదయం 6గంటలకు అభిషేకం కార్యక్ర మాలతో పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. ఉదయం 7 గంటలకు స్వామి వారి అలంకరణ, స్వామి వారి దర్శన కార్యక్రమాలు ఉంటాయి. స్వామివారిని దర్శిం చుకునేందుకు వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాలను దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో జరగనున్నాయి. రాత్రి 8గంటల నుండి ఆధ్వర్యంలో 4 కరెంటు ప్రభలు ఏర్పాటు చేస్తున్నారు. అంతేకాకుండా స్టేజీలపై వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించను న్నారు. తిరునాళ్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు చీమకుర్తి సిఐ ఎం సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

# వైభవంగా అన్నమయ్య 617వ జయంతి వేడుకలు

ఒంగోలు, మేజర్‌న్యూస్:తొలి తెలుగు వాగ్గేయకారుడు పదకవితా పితామహుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య 617వ జయంతి వేడుకలు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్య సంగీత సాహిత్య సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక సంతపేట షిరిడి సాయిబాబా మందిరంలో కొలువై ఉన్న శ్రీ అన్నమయ్య విగ్రహ సన్నిధిలో అత్యంత వైభవంగా జరిగింది. తొలుత ఆలయ అర్చకులు సాయి దినేష్ ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష పూజలు అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు ఐ. మురళీ కృష్ణ మాట్లాడుతూ అన్నమయ్య32వేల సంకీర్తనలు లలితసుమధురమై ప్రజలలో భక్తి భావన తో పాటు సామాజిక దార్శనికతను అందించాయి అని శ్లాఘించారు. ఈ సందర్భంగా భరత మాతాకు ఆపరేషన్ సింధూర్ ద్వారా విజయంను అందించిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ప్ర ర సం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు మాట్లాడుతూ కలియుగ దైవమైన శ్రీ వెంకటేశ్వరునిపై 32వేల సంకీర్తనలు రచించిన అన్నమయ్య కీర్తనలు నైతిక విలువలు కలిగి నేటి సమాజానికి మార్గ నిర్దేశం చేస్తున్నవి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక సంస్థల ప్రతినిధులు మామూర్తి, ఆకుల శ్రీను, ఓవీయస్ ప్రసాద్, డి.ప్రసన్న కుమారి, పి.జానకి రామ్, గుర్రం కృష్ణ తదితరులు పాల్గొన్నారు. తదనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# శిక్షణ తరగతులను ప్రారంభించిన పువ్వాడి వెంకటేశ్వర్లు

పామూరు, మేజర్‌న్యూస్: మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం జరిగిన టిడిపి రాజకీయ శిక్షణ తరగతులకు తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నేతృత్వంలో ముఖ్య నేతలు తరలి వెళ్లారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రారంభమైన శిక్షణ తరగతులకు సంబంధించి ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఆవిర్భవించిన పార్టీ అన్న నందమూరి తారక రామారావు విగ్రహం వద్ద నేతలు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర టిడిపి నాయకులు అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ సభ్యులు బొల్లా నరసింహరావు, గుంటుపల్లి శ్రీను వాసులు, సయ్యద్ అమీర్ బాబు, యిర్రి కోటిరెడ్డి, చుంచు కొండయ్య, షేక్ చిన్న హజరత్, పత్తు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.





# వాసవి జాగృతికి అభినందనలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో వాసవి జాగృతి అధ్యక్షులు శివ పురం హరి కృష్ణ ఆధ్వర్యములో ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు పాల్గొని ఈ సందర్భ ంగా మాట్లాడుతూ జాగృతి సంస్థ ఈవెంట్ క్యాలెండర్ ప్రకారం చేపడుతున్న పలు సేవ కార్యక్రమాలలో ముఖ్య మైన వేసవికాలం ఈనెల 1వ తేది నుండి మే నెల ఆఖరు వరకు ప్రతి రోజూ ఒక్కో రకమైన చల్లని పానీయాలను ప్రతి రోజూ సుమారు 200 మందికి అందిస్తూ మన్ననలు పొందడం చాలా సంతోషము. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహణకు సమాజము కుల మత వర్గ బేధము లేకుండా అందరూ కలిసి రావాలని కోరుకుంటున్నాను.అప్పుడే సమాజంలో సమస్యలు తగ్గి ప్రజలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధికి ఎం తగానో ఉపయోగపడే అవకాశం ఉంటుంది అని అన్నారు. అంతే కాకుండా ప్రతి పౌరుడు సమాజం పట్ల బాధ్యతగా ఉండడానికి ఇటువంటి కార్య క్రమాల నిర్వహణ ఎంతో అవసరము అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం రాంబాబు, విశ్రాంత ఉపాధ్యాయులు సూరే సుబ్బరామయ్య పాల్గొన్నారు.

# పశురైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి



సి.యస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పశురైతుల ఆర్థిక సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయ కత్వంలోని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ప్రత్యేక కృషిచేస్తున్న ట్లు మండల టిడిపి నాయకులు, మాజీ ఎంపిటిసి గోదాసు జయరాములు అన్నారు. సోమవారం మండలంలోని డిజిపేట పశువైద్యశాల పరిధిలో పశు రైతులకు ప్రభుత్వం 50శాతం రాయితీపై వచ్చిన పశువులదాణాను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జయరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించి అవసరమైన పథకాలను మంజూరు చేస్తున్నట్లు అదేవిధంగా ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పలువురు పశురైతులకు పశుదాణా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోదా సు జయరాములు, సట్టి వెంకటేశ్వర్లు, పావలి తిరపతయ్య, పావలి శ్రీహరి, పశువైద్య సిబ్బంది భువనగిరిశివ, కమల్ వలి, పశు రైతులు పాల్గొన్నారు.

# ముస్లిం మైనార్టీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని తర్లుపాడు, కలుజువ్వలపాడు పంచాయితీలో గల ముస్లిం మైనారిటీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని మండల పరిపాలన అధికారి బి.చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో మొత్తం 12 కార్పొరేషన్ రుణాలు మంజూరైనాయని ఈ నెల 25వ తేదీలోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారి వయోపరిమితి 21 సంవత్సరాల పైబడి 55 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలని తెలిపారు. అదేవిధంగా మైనారిటీ ధ్రువీకరణ సర్టిఫికెట్ కలిగి ఉండాలని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్ కూడా కలిగి ఉండాలని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# వేసవి విజ్ఞాన తరగతుల ప్రారంభం



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూ రు మండలం తోకలవాని పాలెంలో వేసవి సెలవుల్లో విద్యార్థులకు విజ్ఞాన ం, వినోదం, ఆటలతో పాటు సమ్మర్ క్యాంపు సోమవారం ప్రార ంభించారు. యూటీఎఫ్, వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఈ శిబిరాలను వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# సచివాలయాన్ని ఎంపిడిఓ తనిఖీ



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సోమవారం మండలంలోని చెన్నపు నాయునిపల్లె సచివాల యంను ఎంపిడిఓ యల్.బ్రహ్మయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భం గా సిబ్బంది హాజరు, సచివాలయం రికార్డులు పరిశీలించారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదా రులకు అందిస్తున్న వివరాలు ప్రభుత్వసేవలపై ప్రజలకు కల్పిస్తున్న అవగాహన తదితర విషయాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ సచివా లయ సిబ్బంది తప్పనిసరిగా సమయ పాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని విధులపట్ల భాధ్యతగా జవాబుదారీతనంగా ఉండి ప్రజలకు సేవలు అందించాలని ప్రభుత్వ పథకాలు సకాలంలో అందజేయాలని ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని నిర్లక్ష్యంగా వ్యవహరించిన సిబ్బంది మీద కఠినచర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ అన్నారు. అనం తరం వి.బైలు పంచాయతీ పరిధిలో అటవీప్రా ంతమైన మైలుచెర్ల గ్రామాన్ని సందర్శించి గ్రామానికి సంబంధించి అవసరమైన మౌళిక వసతులు అదేవిధంగా ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన రేషన్ కార్డుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, సిబ్బంది, స్థానికులుఉన్నారు.

# కౌలు రైతులు సిసిఆర్‌సి కార్డులు కలిగివుండాలి



నగరం, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కౌలు రైతు చట్టం 2019 ప్రకారం కౌలు రైతులు ఆయా పథకాలు పొందేందుకు సిసిఆర్‌సి కార్డు తీసుకున్న కౌలు రైతులు 11 నెలల వరకు పండించే పంటపై హక్కు కలిగి వుంటారని మండల తహశీల్దారు జి. నాంచారయ్య అన్నారు. సోమవారం మం డల తహశీల్దారు కార్యాలయంలో పంటసాగు దారుల హక్కు పత్రంపై గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు అధ్యక్షత వహించిన తహశీల్దారు నాంచారయ్య మాట్లాడుతూ సిసిఆర్‌సి కార్డులు అందజేసేం దుకు కౌలు రైతులను గుర్తించి ప్రతి కౌలు రైతుకి అందజేసేందుకు గ్రామ సభలు నిర్వహి ంచాలని, సంబంధిత అధికారులు ఆయా గ్రామాల్లోని రైతులకు, ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. సిసిఆర్‌సి కార్డులను సచివాలయంలోని గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వి. రమేష్‌బాబు, ఆయా గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



రేపల్లె, మేజర్‌న్యూస్: ఫ్లోరెన్స్ నైటిం గేల్ జయంతిని నర్సుల దినోత్సవంగా జరుపుకుంటామని ప్రభుత్వ వైద్యశాల సూపరింటెంట్ డాక్టర్ సుధాకర్ అన్నా రు. సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవంను స్థానిక వైద్యశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా హెల్త్ సెంటర్ లోని స్టాఫ్ నర్స్ లను ఏఎన్ ఎం లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భ ంగా డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ఇంటర్నేష నల్ కౌన్సిల్ ఆఫ్ నర్సెస్ ప్రతి ఏడాది నర్సుల దినోత్సవంకు ఒక థీమ్ ప్రకటిస్తుందని ఈ ఏడాది నర్సులు నాయకత్వం వహించడానికి ఒక స్వరం–నాణ్యత అందించడం, సమాన త్వాన్ని కాపాడుకోవడం అనే థీమ్ ను ప్రకటిం చిందన్నారు. నర్సులు సేవామూర్తులని చికిత్స చేయించుకోవడానికి హాస్పటల్ కి వచ్చిన రోగులను తిరిగి బయటకు వెళ్లే వరకు తమ పిల్లలగా భావించి విసుకు చెందకుండా అహో రాత్రులు శ్రమిస్తున్న చల్లని దేవతలు అన్నారు. ప్రపంచంలో నర్సింగ్ వృత్తిని సేకరించిన మొట్టమొదటి మహిళ ఫ్లోరెన్స్ నైటింగేల్ అన్నారు. నైటింగేల్ కరెంటు లేని రోజులలో దీపం పట్టుకొని తిరుగుతూ యుద్ధంలో గాయపడ్డ సైనికులకు రోజుకు 20 గంటలు సేవలందించిందన్నారు. నైటింగేల్ ను స్ఫూర్తిగా తీసుకొని నర్సులు రోగులందర్నీ సమానంగా చూస్తూ రోగులకు మరిన్ని మెరుగైన సేవలందించాలని డాక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జీవన్, డాక్టర్ రత్నరాజు, డాక్టర్ ఆరతి భూషణ్, డాక్టర్ శివన్నారాయణ, డాక్టర్ చైతన్య తేజ,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు పరిశీలన

పామూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పలు గ్రామాలకు గత మూడేళ్లలో రాయితీ కింద మంజూరు చేసిన వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను ఒంగోలు విజిలెన్స్ అండ్ ఇన్ ఫోర్స్ మెంట్ ఏఓ కె.నాగ శివప్రసాద్ పరిశీలించారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల లో రైతులకు గ్రూపులు ఏర్పాటు చేసి రైతులకు విడుదల చేసిన పనిముట్లను పరిశీలించారు. వ్యవసాయ యాంత్రీ కరణ పనిముట్లు తీసుకొని సరిగా రికవరీ చేయని గ్రూపు లకు నోటీసులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల వ్యవసాయ అధికారి కె.రాధ, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# నేడు బాపట్లకు రానున్న 20 సూత్రాల పథకం అమలు చైర్మన్ దినకర్ బాబు



సూర్య ప్రతినిధి బాపట్ల: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంక దినకర్ బాబు మంగళవారం జిల్లాకు విచ్చేయుచున్నారని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా పథకాల అమలు, పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన సమీక్ష నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. ఈ సమీక్ష సమావేశం ఈనెల 13వ తేది మంగళవారం ఉదయం 10:30 నిమిషాలకు స్థానిక కలెక్టరేట్లోని నూతన సమావేశం మందిరంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 19 శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఆయా శాఖల అధికారులు పూర్తి సమగ్ర సమాచారంతో కార్యక్రమము నకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఘనంగా బుద్ధ పౌర్ణమి పూజలు



కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం సత్యసాయిబాబా మందిరంలో బుద్ధ పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు. నిర్వాహకులు దాతల సహకారంతో భక్తులకు నారాయణ సేవ చేశారు.బుద్ధ పౌర్ణమి సందర్భంగా ఆలయ పూజారులు పరిమి శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో స్వామి వారికి విశేష పంచామృత అభిషేకం, అర్చన, నామ సంకీర్తన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్ ఎస్వీ కిశోర్, తుమ్మల శ్రీనివాసరావు, చంద్రారెడ్డి, విఠల్ రెడ్డి, సుబ్బారావు,అచ్యుత వెంకన్న,కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దేవాలయాల్లో 'నిత్య అన్నదానం' అమలకు శ్రీకారం



– రూ 1.13 కోట్లతో ఒంగోలులో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవంలో ఇన్‌చార్జ్ మంత్రి ఆనందం రామనారాయణరెడ్డి, మంత్రి స్వామి, ప్రజాప్రతినిధులు

ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలోని దేవాలయాల్లో ప్రాధాన్యతా క్రమంలో నిత్య అన్నదానాన్ని అమలు చేయనున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి చెప్పారు. ఒంగోలులోని రంగారాయుడు చెరువు వద్ద రూ. 1.13కోట్లతో నిర్మించిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనరు కార్యాలయాన్ని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియాలతో కలిసి సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడుతూ ప్రతి జిల్లాలోనూ దేవాదాయ శాఖకు స్వంత కార్యాలయం ఉండాలన్నది ప్రభుత్వ నిర్ణయమన్నారు. ఈ మధ్యలోనే నెల్లూరులో ఒక కార్యాలయం ప్రారంభించామన్నారు. ఆలయాలలో మౌలిక వసతులులు కల్పిస్తున్నామని, ప్రశాంత వాతావ రణం కోసం చెట్లు నాటిస్తున్నామన్నారు. ఆలయం లో జరిగే ప్రతి కార్యక్రమం కూడా ఆగమపండితుల నిర్ణయం ప్రకారమే జరగాలన్నారు. దేవాదాయ శాఖ అధికారులకు జోక్యం లేకుండా స్వామివారి నిత్య కార్యక్రమాలలో ఆగమపండితులదే తుది నిర్ణయం అంటూ ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపి మాగుంట శ్రీనివాసుల రెడ్డి, ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, బీఎన్ విజయ్ కుమార్, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, రాష్ట్ర మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ డా. నూకసాని బాలాజీ, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## శాఖ గ్రంథాలయంలో యోగా తరగతులు



టంగుటూరు, మేజర్‌న్యూస్:స్థానికశాఖ గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరం తరగతులలో భాగంగా విద్యార్థులకు యోగా క్లాసులు నిర్వహించినట్లు గ్రంథాలయ నిర్వహకులు జి.వర్ధన్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్ క్లాసులో నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గ్రంథాలయానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థులు కథల పుస్తకాలు చక్కగా చదువుకొని వినోదం పొందుకున్నట్లు తెలిపారు. గ్రామస్తులు తమ పిల్లలను ప్రతిరోజు గ్రంథాలయానికి వచ్చి గ్రంథాలయంలో దొరికే పుస్తకాలను చదువుకొని విజ్ఞానాన్ని పెంపొందించు కొనుటకు తల్లిదండ్రులు తమ పిల్లలను గ్రంథాలయానికి పంపించాలని వర్ధన్ రాజు విజ్ఞప్తి చేశారు.

## మండల తహశీల్దారుగా డిటి వెంకటేశ్వర్లుకు బాధ్యతలు



సి.ఎస్.పురం, మేజర్ న్యూస్: మండల తహశీ ల్దారుగా పూర్తిఅదనపు భాద్య తలతో డిప్యూటీ తహశీల్దార్ పి.వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ఇక్కడ తహశీల్దార్ బదిలీపై వెళ్లడంతో గతకొన్ని రోజులుగా తహశీల్దార్ లేక రైతులు, పలువురు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కోసం తీవ్ర ఇబ్బందులు పడినట్లు అదనపు భాద్యతలతో తహశీల్దారును నియమించడంపై పలువురు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు.

## శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణా తరగతులు



పెద్దదోర్నాల, మేజర్ న్యూస్: మండల పరిధిలోని దోర్నాల శాఖా గ్రంధాలయంలో సోమవారం ఉచిత వేసవి శిక్షణ తరగతులలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులతో పుస్తకాలు చదివించడం, కథలు చెప్పించడం, క్విజ్ ప్రోగ్రాం, డాన్స్, ఇంగ్లీషు పదాలు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ ఎల్ శివ మంజులా దేవి, గ్రంథ పాలకుడు డి.వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మానం సుబ్బారావును పరామర్శించిన మంత్రి గొట్టిపాటి



పంగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని రామకూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ మానం సుబ్బారావు అనారోగ్యంతో బాధపడు తుండటంతో సోమవారం మంత్రి గొట్టిపాటి రవికుమార్ వారి ఇంటికి వెళ్లి సుబ్బారావుని పరామర్శించారు. వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య పరిస్తితి గురించి వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో గొట్టిపాటి వెంట మండల నాయకులు రావూరి రమేష్, కుక్క పల్లి ఏడుకొండలు, వైస్ ఎంపీపీ యర్రం శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి కర్రీ వెంకట సుబ్బారావు, వైస్ సర్పంచ్ పెదవల్లి అశోక్, తదితరులు మానం సుబ్బారావును పరామర్శించారు.

## చెంచుల గిరిజన సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి




పెద్దదోర్నాల, మేజర్ న్యూస్: ప్రకాశం జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు కొమరం భీమ్ గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆశీర్వాదం సోమవారం అందచేశారు. పెద్ద దోర్నాల మండలంలోని పెద్ద రుట్లచెంచు గిరిజన కుటుంబాలకు సాగు భూమిని మూడు ఎకరాలు కుటుంబానికి ఇవ్వాలని, వారికి వసతులు కల్పించాలని, వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. అదే విధంగా నందిగూడెం సమీపంలో ఎర్ర గురవ నివాసముంటున్న చెంచు గిరిజన కుటుంబాలకు సమస్య పరిష్కరించాలని ఇళ్ల నిర్మాణం చేపట్టాలని విద్యుత్ కరెంటువీధిలైట్లతో పాటు ఆధార్ రేషన్ కార్డు లేని వారికి కార్డు మంజూరు చేయాలని,వితంతు, వృద్ధాప్య, వికలాంగుల, ఒంటరి మహిళ పింఛన్లు మంజూరు చేయాలని వారి సమస్యలు తక్షణమే పరిష్కరించాలన్నారు. గిరిజన సమస్యలు పరిష్కరించాలని, నీటి వసతి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమరం భీం ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం దోర్నాల మండల కార్యదర్శికే వెంకటేశం భ్రమరాంబ, గంగన్న, గిరిజనులు, చెంచు గిరిజనులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన లారీ

### మహిళ మృతి, మరో వ్యక్తికి తీవ్ర గాయాలు – చీరాల ఏరియా వైద్యశాలకు తరలింపు

### చిన్నగంజాం జాతీయ రహదారిలో ఎంత్రి హొటల్ వద్ద ఘటన




చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వారిని వెనుక వైపు నుండి దూసుకు వచ్చిన లారీ ఒక్కసారిగా ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. ఈ ఘటన చీరాల ఒంగోలు 216 జాతీయ రహదారిలో చిన్నగంజాం మండలం ఎం3 రెస్టారెంట్ వద్ద సోమవారం జరిగింది. అందిన వివరాల మేరకు వంట పని చేస్తున్న ఓ వ్యక్తి మరో మహిళ ద్విచక్ర వాహనంపై చిన్నగంజాం నుండి చీరాలకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలో అదే మార్గంలో ప్రయాణిస్తున్న లారీ అతివేగంగా ప్రయాణిస్తూ ద్విచక్ర వాహనాన్ని క్రాస్ చేస్తూ ఢీ కొట్టింది. ఈ ఘటనలో ద్విచక్ర వాహనంపై ఉన్న మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. వాహనం నడుపుతున్న మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు, చినగంజం తాసిల్దార్ ప్రభాకర్ రావు సంఘటనా స్థలానికి చేరుకొన్నారు. తీవ్ర గాయాలతో ఉన్న వ్యక్తిని చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు హైవే అంబులెన్సు ద్వారా తరలించారు. ప్రస్తుతం ఆ వ్యక్తి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు వైద్య సేవలు అందిస్తున్నారు. చికిత్స పొందుతున్న వ్యక్తి చేతపై సాహు అనే పచ్చబొట్టు ఉంది. పోలీసులు లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## వైద్య సేవలో నర్సులే కీలకం

### సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి

చీమకుర్తి, మేజర్‌న్యూస్: వైద్యసేవలో నర్సుల పాత్ర ప్రముఖమైందని చీమకుర్తి సి.హెచ్.సి., సూపరిండెంట్ డాక్టర్ ఆర్.వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (సిహెచ్ సి) నందు సోమవారం నర్సస్ డే సందర్భంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి హెడ్ సిస్టర్ ఇంటూరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో పలువురు డాక్టర్లు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్. ఆర్.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రోగుల సేవలలో తరించిన మహోన్నత వ్యక్తి నైటింగేల్ అన్నారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ చేసిన సేవలకు పురస్కారంగా నైటింగేల్ జన్మదినాన్ని అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా నిర్వహించటం గొప్ప విషయం అన్నారు. నర్సుల వృత్తికే వన్నెతెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్‌ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నర్సుల వృత్తి ఎంతో పవిత్రమైనదని, వైద్యరంగంలో నర్సుల సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలోగైనకాలజిస్ట్ డాక్టర్ ఉష, గైనకాలజిస్ట్ డాక్టర్ శ్వేత, పీడియాట్రిషన్ డాక్టర్ దివ్య, జనరల్ సర్జన్ డాక్టర్ అనీఫ్, డెంటల్ డాక్టర్ రమ్య మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవి ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రారంభం



పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక ఎస్‌విఐటిలో సోమవారం వేసవి ప్రత్యేక శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి.సమ్మర్ తరగతులు నిర్వహణలో భాగంగా హిందీలో అపార అనుభవం కల్గిన షేక్ పీరా సాహెబ్‌చే పదవ తరగతిలో చేరబోయే విద్యార్థులకు గ్రామర్‌లో శిక్షణ ఇచ్చారు. శుక్రవారం శనివారం ఇంగ్లీష్‌గ్రామర్ తరగతులు స్టేట్‌ఫాకల్టీ చేత నిర్వహి స్తామని సంస్థ డైరెక్టర్ జక్కం రేణుక రెడ్డి తెలియచేసారు. విద్యార్థుల కోసం ఉచితంగా ఇంగ్లీష్ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పొదిలి పరిసర ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## క్రెడిట్ ప్లాన్, మొబైల్ బుక్కీపింగ్ జియో పెన్సింగ్ పేసియల్ యాప్‌పై శిక్షణ




పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద దోర్నాల వెలుగు ఆఫీస్‌లో వి.ఓ.ఏలతో క్రెడిట్ ప్లాన్, మొబైల్ బుక్కీపింగ్ జియో పెన్సింగ్ పేసియల్ యాప్ పైన శిక్షణ, రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ శిక్షణలో ఏ.పి.యం (ఇంచార్జి) మూల వెంకిరెడ్డి మాట్లాడుతూ క్రెడిట్ ప్లాన్‌లో ఏమైనా తప్పుగా నమోదు చేసి ఉంటే సిసి లాగిన్‌లో మార్పులు చేసుకోవాలని సిసి, విఓఏ కలిసి ప్రతి సంఘం వెరిఫై చేయాలని తెలిపినారు., అలాగే మొబైల్ బుక్కీపింగ్ కు మార్చి నాటికి ప్రారంభ నిల్వలు రెడీ చేసుకొని స్టార్టప్ బ్యాలన్స్ ఎంట్రీ చేయాలని ఆలోపు అన్ని సంఘాల పాస్ బుక్స్ ప్రింట్ వేయించుకుని రెడీగా ఉండాలన్నారు. స్త్రీనిధి, ఉన్నతి, సిఐఎఫ్, 100శాతం రికవరీ చేయాలని, అజీవికా4 అర్జెంటుగా కంప్లీట్ చేయాలని, లోకోస్‌లో పెండింగ్ ఉన్న సంఘాల ప్రొఫైల్ కంప్లీట్ చేయాలని, విఓలలో ప్రతి నెల ఈసి సమావేశం నిర్వహించి పుస్తకాలు రాసుకోవాలి అలాగే 2024-25 సంవత్సరం ఆడిట్‌కి ప్రిపేర్ అయి ఆన్లైన్ కంప్లీట్ చేసుకొని ఉండాలని తెలియజేశారు. ఈశిక్షణలో సిసిలు మోహన్ రావు, శ్రీనివాసులు, అకౌంటెంట్ మల్లేశ్వరి, 28 మంది విఓఏలకు 26 మంది విఓఏలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల









# శ్రీహర్షిణీ విద్యాసంస్థల ప్రస్థానం స్ఫూర్తిదాయకం

రాష్ట్రంలోనే నెం.1 స్థాయికి ఎదగాలి

శ్రీహర్షిణీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభోత్సవంలో మంత్రులు గొట్టిపాటి రవి, స్వామి, ప్రజాప్రతినిధులు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీ హర్షిణి విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో ఒంగోలుకు సమీపంలోని ఏడుగుండ్లపాడు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ హర్షిణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలను రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ శ్రీహర్షిణి మహిళా ఇంజనీరింగ్ కళాశాల రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. చిన్న కోచింగ్ సెంటర్‌తో ప్రారంభమైన రవికుమార్ నేడు మహిళా ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేసే స్థాయికి అంచలంచెలుగా ఎదగటం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించేందుకు రవికుమార్ చొరవ చూపాలని కోరారు. కళాశాలలో సీటు తాము రికమండేషన్ లెటర్ ఇచ్చే స్థాయికి కళాశాల ఎదగాలని కోరారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ జిల్లాలో తొలి మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయటం పట్ల తనకు ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా విద్యకు ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుందన్నారు. మధ్యలో చదువు మానేసిన విద్యార్థులకు విద్యను మరింత చేరువ చేయాలని రవికుమార్‌ను కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మహిళా విద్యను ప్రోత్సహిస్తున్నారు అన్నారు. అలాగే రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్రంలోకి అత్యున్నత యూనివర్సిటీని తీసుకువచ్చి విద్యార్థులకు ఉన్నత విద్య అవకాశాలు కల్పించడం ఆనందదాయకమన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రావు మాట్లాడుతూ 1995లో చిన్న కోచింగ్ సెంటర్‌తో ప్రారంభమైన రవికుమార్ ఎంతో కష్టపడి నేడు మహిళా ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయటం మంచి పరిణామం అన్నారు. కేజీ నుండి జూనియర్ కళాశాలలో, డిగ్రీ, పీజీ కళాశాలలతో పాటుగా మహిళా ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయటం గొప్ప విషయం అన్నారు. నేడు ఆడపిల్లలు అన్ని రంగాలలో ముందు ఉన్నారన్నారు. విదేశాలలో ఒంటరిగా విద్యను అభ్యసించటం తో పాటుగా, మహిళలు ఉద్యోగాలు కూడా చేస్తున్నారని తెలిపారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ తమ నియోజకవర్గ పరిధిలో మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాల అతి త్వరలో వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో తొలిసారిగా మహిళ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయటం ఆహ్వానించ తగ్గ విషయం అన్నారు. ఇప్పటికే పలువురు మహిళలు ఉన్నత విద్య కోసం సుదూర ప్రాంతాలకు పోయి చదువుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. విద్యార్థుల జీవితాలలో మంచి వెలుగులు ప్రసాదించేందుకు రవికుమార్ కృషి చేయాలని కోరారు. ఏపీ మారిటైమ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ గోరంట్ల రవికుమార్ కష్టంతో అంచలంచెలుగా ఎదిగిన వ్యక్తి అన్నారు. పేద విద్యార్థులకు తన వంతు సహకారం ఎల్లవేళలా రవికుమార్ అందిస్తారని పేర్కొన్నారు. కొండేపి నియోజకవర్గం నుండి పేద విద్యార్థులను పంపితే వారికి





ఫీజులలో రాయితీస్తూ పేదల విద్యకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తున్న వ్యక్తి రవికుమార్ అన్నారు. ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ విద్యారంగంలో ఎంతో అనుభవం ఉన్న గోరంట్ల రవికుమార్ నుండి మహిళా ఇంజనీరింగ్ కళాశాల రూపుదిద్దుకోవటం ఎంతో ఆనందం అన్నారు. డిగ్రీ విద్యార్థులకు ప్లేస్మెంట్లలో ఎక్కువ ఉద్యోగాలు అందించిన రవికుమార్, ఇంజనీరింగ్ విద్యలో కూడా అదే వరవడి కొనసాగించాలని ఆకాంక్షించారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ శ్రీ హర్షిణి విద్యాసంస్థలు అంటే నమ్మకానికి మారుపేరు అని, ఇంజనీరింగ్ విద్యలో కూడా విద్యార్థుల తల్లి దండ్రుల నమ్మకానికి అనుకూలంగా మంచి విద్యతో పాటు, ఉద్యోగాలు దక్కేలా రవికుమార్ పనిచేయాలని సూచించారు. కార్యక్రమానికి ముందుగా ఒంగోలు ఎంపీ బాగుంట శ్రీనివాసులు రెడ్డి హాజరై శ్రీ హర్షిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేస్తున్న గోరింట్ల రవికుమార్ ను అభినందించారు. అనంతరం కళాశాల బ్రోచర్ను, కళాశాల పర్మిషన్ లెటర్ ను అతిధుల చేతుల మీదగా ఆవిష్కరించారు. అంతకు ముందుగా అతిధుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. కళాశాల ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని మంత్రులు ఆవిష్కరించగా, ప్రత్యేక పూజలను ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ నిర్వహించారు. ఈసందర్భంగా పలువురు రవికుమార్ దంపతులను అభినందించారు. కార్యక్రమం లో శ్రీ హర్షిణి విద్యాసంస్థల చైర్మన్ గోరంట్ల రవికుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డైరెక్టర్లు డాక్టర్ గోరంట్ల హర్షిణి, గోరంట్ల వెంకట హర్షిత, విద్యాసంస్థల డీన్ దాది ఆంజనేయులు, ప్రిన్సిపల్స్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బర్లీ పొగాకు రైతులను ఆదుకోవాలి

## మంత్రులకు గొట్టిపాటి లక్ష్మీ విన్నపం

దర్శి మేజర్ న్యూస్. వర్జినియా, వైట్ బర్లీ, సిరి పొగకు సాగు చేసిన రైతులు ను ఆదు కోవాలని మంత్రులు ను దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. ఒంగోలులో సోమవారం జరిగిన జిల్లా అభివృద్ధి సలహా సంఘం సమావేశంలో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి, దేవాదాయ శాఖ



మాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి అదేవిధంగా జిల్లా మంత్రివర్యులు డోలా బాల వీరాంజనేయ స్వామి కి దర్శి నియోజకవర్గంలో సమస్యలను తో కూడిన వినతి పత్రాన్ని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అందజేశారు. దర్శి నియోజకవర్గంలో పొగాకు రైతులు గిట్టుబాటు ధరలు లేక కొనేనాదులు లేక ఇబ్బందులు గురవుతున్నారని ఆమె వివరించారు. బ్యారన్ పొగాకు వైట్ బర్లీ పొగాకు, సిరి పొగాకు దాదాపు దర్శి నియోజకవర్గంలో 30 వేల ఎకరాల్లో రైతులు సాగు చేశారని కొనేవారు లేక దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఇబ్బందులు గురవుతున్నారన్నారని మంత్రులకు డాక్టర్ లక్ష్మి వివరించారు. పొగాకు వేలం కేంద్రాలు వెల్లంపల్లి, పొదిలి, కనిగిరిలలో తీసుకువెళ్లిన పొగాకు వెనక్కు పంపుతున్నారని రైతులు ఆవేదన గురవుతున్నారన్నారని తెలిపారు. 25 వేల వరకు గిట్టుబాటు ధర ఇస్తేనే రైతులకు నష్టం లేకుండా ఉంటుందని 20వేల కూడా కొనలేని పరిస్థి తులు నెలకొన్నాయన్నారు. ముఖ్యంగా వేలం కేంద్రాలకు వెళ్లిన పొగాకు నేనెక్క పంపడం సరికాదన్నారు. గ్రామాల్లో రైతాంగం వేలం కేంద్రాలలో పరిస్థితులపై స్వయంగా కేంద్రాలకు రావాలని కూడా కోరుతున్నారన్నారు. పొట్లపాడు వాటర్ వాటర్ ట్యాంకు సక్రమంగా పనిచేయడం లేదని ఆమె వివరించారు. కరువు ప్రాంతాలుగా ఉన్న దొనకొండ, కురిచేడు మండలాల దృష్టిలో ఉంచుకొని వాటర్ ట్యాంకు లను పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంద న్నారు. దర్శి పట్నంలో గత వైసిపి ప్రభుత్వంలో ఇచ్చిన జగ నన్న కాలనీలు నిరుపయోగంగా ఉన్నాయని మూడు కిలో మీటర్ల దూరంలో ఉండడం వల్ల లబ్ధిదారులు ఎవరు ఆసక్తి చూపడం లేదన్నారు ప్రత్యామ్నాయ స్థలాలు చూపాలని కోరారు. సంబంధిత సమస్యలపై జిల్లా కలెక్టర్‌కి కూడా డాక్టర్ లక్ష్మి వినతిపత్రాన్ని అందజేశారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామని జిల్లా మంత్రులు, ఇన్చార్జి మంత్రి, జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ లక్ష్మీ తెలిపారు. యుద్ధంలో వీర మరణం చెందిన మురళీ నాయక్ ప్రగాఢ సంతాపం తెలిపారు.

# రూ. కోటి వ్యయంతో పేరాల శివాలయానికి నూతన రథం

## రథాన్ని ప్రారంభించిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఎమ్మెల్యే కొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని పేరాలలో వేంచేసి ఉన్న 17వ శతాబ్దపు కాలంలో ప్రాచీనంగా నిర్మించిన అతి పురాతన ఆలయం పునుగు రామలింగ మల్లేశ్వర స్వామి ఆలయం వద్ద స్వామి అమ్మవార్ల నగరోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఆలయంలో రూ. 1కోటి వ్యయంతో ఏర్పాటు చేసిన నూతన రథం ప్రారంభోత్సవ కార్యక్రమంను కమిటి నిర్వాహకులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, చీరాల శాసనసభ్యులు మద్దలూరు మాలకొండయ్యలు హాజరై ప్రారంభించారు. కాగా స్వామి అమ్మవార్లు కొలువు తీరిన రథాన్ని భక్తులతో కలిసి కొద్ది దూరం లాగారు. తొలుత శివాలయంలో స్వామివారికి మంత్రి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ



సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ 1971వ సంవత్సరంలో స్వామివారి రథం శిథిలావస్థకు చేరిందని 54 సంవత్సరాల తర్వాత భక్తుల సహకారంతో ఆలయ కమిటీ నూతనంగా నిర్మించిన రథం ప్రారంభోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ చేసిన మంత్రులు ఆనం, స్వామి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం భవనంలోని స్పందన కార్యాలయంలో దివ్యాంగులకు ఉపకరణాలను జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రామానారాయణరెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా. డోల శ్రీబాల వీరాంజనేయస్వామి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, ఎస్ఎన్‌పాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్ కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాలు పంపిణీ చేశారు. విద్యార్థులతో ముచ్చటించి పరికరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాఖాధికారి ఏ. కిరణ్ కుమార్, పి.నాగేంద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బుద్ధ జయంతి వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నందు గాయత్రి మాత ఆలయం ఆవరణమునందు పౌర్ణమి సందర్భంగా గాయత్రి మాత యజ్ఞం నిర్వహించడం జరిగినది. అదేవిదంగా బుద్ధ భగవానుడి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వేమన తపోవనం వ్యవస్థాపకులు పూనూరు హనుమంత రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు శాక్య వంశపు రాజు రాజరికానికి దూరంగా ఉంటూ 29 సంవత్సరముల వయసులో ఇంటిని వదిలిపెట్టి సన్యాసము స్వీకరించి సత్యాన్వేషణకై బోధి వృక్షము కింద కూర్చుని 49 రోజులు కఠోరమైన ధ్యానము చేసి జ్ఞానము పొంది ఆ జ్ఞానాన్ని అందరికీ పంచాలనే ఉద్దేశంతో అష్టాంగ మార్గాలను బోధించారు. వాటి ద్వారా మానవుడు ధర్మ మార్గాన్ని అనుసరిస్తూ సర్వప్రాణుల యందు భూత దయ కలిగి ఉండి జీవహింస చేయకూడదని నీతి నిజాయితీ ఆప్యాయతలను కలిగి ఉండి జ్ఞాన సాధనకు కృషిచేసి శాంతి ఓర్పు ద్వారా జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలని బోధించారు. ఆయన బోధించిన జ్ఞానాన్ని ధర్మ చక్ర ప్రవర్తన అంటారని హనుమంత రెడ్డి తెలిపారు పాల్గొన్న భక్తులకు వేమన తపోవనం వారు అన్నప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వంగల ప్రసూన అమ్మయ్య, ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి, సంఘసేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి. ఫౌండషన్ వారు విశ్రాంత లెక్చరర్ వద్దే వీరారెడ్డి, విశ్రాంత సూపర్నెంట్ పాలుగుల్ల కాశిరెడ్డి, బైరెడ్డి బాలిరెడ్డి, హెల్త్ అధికారి దుగ్గ రాజశేఖర్ రెడ్డి, లెక్చరర్ పంట శివ మల్లారెడ్డి, విలేఖరి కాశిరెడ్డి, గాయత్రి మాత భక్తులు పాల్గొన్నారు.

## మజ్జిగ, మంచినీరు చలివేంద్రం ప్రారంభం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: వేసవి తాపం తీరే వరకు నెల రోజుల పాటు మజ్జిగ, మంచినీరు అందిస్తామని వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు తడికమళ్ల విజయకుమార్ అన్నారు.కర్లపాలెం ఐలాండ్ సెంటర్ లోని పాత బస్ స్టాండ్ సమీపంలో వాసవి క్లబ్ ,వాసవి క్వీన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో వేసవి మజ్జిగ, మంచినీరు చలివేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మాజీ అధ్యక్షులు కోడూరి చంద్ర,భూమా వాసు,కోడూరు రామకృష్ణారావు,ఆలపాటి అనూష,అచ్యుత భద్రయ్య తదితరులు పాల్గొన్నారు



## గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: శాఖా గ్రంధాలయం బేస్తవారిపేట నందు సోమవారం వేసవి విజ్ఞాన శిబిరము నందు విద్యార్థిని విద్యార్థులు 11 మంది పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులతో నీతి కథలు చదివించడం అందులోని నీతిని చెప్పించడం ఫ్రీడమ్ ఫైటర్స్ గురించి దేశానికి సేవ చేసిన నాయకులను గురించి వారికి తెలియజేయడం జరిగినది. గ్రంథాలయంలో క్రింద పఠనం చేసినందు వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించడం జరిగినది. కనుక విద్యార్థిని విద్యార్థులు ప్రతిరోజు గ్రంథ పఠనం చేసినందు వల్ల విజ్ఞానాన్ని సముపార్జించవచ్చునని తెలియజేయడం జరిగినది. తదుపరి విద్యార్థిని విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్, స్పోకెన్ ఇంగ్లీష్ చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయుడు పీవీ గురుస్వామి పాల్గొని బోధించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకుడు పివి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఏఆర్ కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు



కంభం, మేజర్‌న్యూస్: మండలం పోరుమామిళ్లపల్లి గ్రామ సమీపంలో సోమవారం ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఏఆర్ కానిస్టేబుల్ తిరుపతిరెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. విషయాన్ని తెలుసుకున్న స్థానిక సీఐ మల్లికార్జున హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని ఏఆర్ కానిస్టేబుల్ ని అంబులెన్స్‌లో మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించినట్లుగా ఎస్ఐ నరసింహారావు వెల్లడించారు.

## ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మేజర్‌న్యూస్: నా జన్మదినం సందర్భంగా మీ ఇంటి ఆడబిడ్డగా భావించి నన్ను ఆశీర్వదించడానికి వేలాదిగా తరలివచ్చి నాకు శుభాకాంక్షలు తెలిపిన మన దర్శి నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ముఖ్యంగా గొట్టిపాటి, కడియాల కుటుంబ అభిమానులకు, శ్రేయోభిలాషులకు హృదయ పూర్వక ధన్యవాదాలను దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు. మీ ప్రేమాభిమానాలు ఎప్పటికి నామీద ఇలానే ఉండాలని మన దర్శి నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మాటిస్తున్నాను డాక్టర్ లక్ష్మి అన్నారు. ముఖ్యంగా నాకు వ్యక్తిగతంగా శుభాకాంక్షలు తెలియజేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నేత విద్య, ఐటి శాఖా మంత్రి నారా లోకేష్‌కి ధన్యవాదాలు తెలిపారు.

## ఈకెవైసి కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రేషన్ కార్డుల కోసం ఈ కె వై సి చేసేందుకు రెవెన్యూ, సచివాలయం కార్యాలయాలకు వెళ్ళితే ఈ కె వై సి చేయకుండా అధికారులు తిప్పుకొంటున్నారని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డులలో చేర్పులు,తీసివేయడం, మార్పులు,కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం రేషన్ కార్డుల సైట్ ను ఓపెన్ చేసి అన్ని విధాలా దరఖాస్తుల ఆహ్వానం పలికింది.దీంతో మేజర్ పంచాయతీ కర్లపాలెం లోని కొందరు లబ్ధిదారులు ఈ కె వై సి చేసేందుకు వి ఆర్ ఓ దగ్గరకు వెళ్ళితే డిజిటల్ అసిస్టెంట్ వద్దకు వెళ్ళండని,డిజిటల్ అసిస్టెంట్ వద్దకు వెళ్ళితే వెల్ఫేర్ అసిస్టెంట్ వద్దకు వెళ్ళిమని,వెల్ఫేర్ అసిస్టెంట్ వద్దకు వెళ్ళితే మహిళా పోలీస్ వద్దకు వెళ్ళమని చెబుతూ పని చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వి ఆర్ఓలు డిప్యూటేషన్ పై వెళ్ళినప్పుడు ఇంచార్జిని నియమించి ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఒకరి మీద ఒకరు చెప్పుకోవడమే కానీ చేసే వారు లేరని వాపోతున్నారు. ఉన్నతాధికారులు ,ప్రజాప్రతినిధులు స్పందించి పట్టించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై తహశీల్దార్ సుందరమ్మ ను వివరణ కోరగా కర్లపాలెం, నల్లమోతువారిపాలెం పంచాయతీల వి ఆర్ ఓలు డిప్యూటేషన్ తో బాపట్ల వెళ్లారన్నారు. యాజలి వి ఆర్ ఓ ఆరోగ్యం బాగోకపోవడంతో సెలవుపై వెళ్లారని తెలిపారు. ఎట్రావారిపాలెం పంచాయతీ వి ఆర్ ఓను ఇంచార్జి గా నియమించామని తెలిపారు. రేషన్ కార్డుల ఈ కె వై సి కోసం ఇబ్బంది లేకుండా చూస్తామని తహశీల్దార్ సుందరమ్మ వివరించారు.

## పేదల సమస్యల పరిష్కారానికి సిపిఐ కృషి



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక కామ్రేడ్ గుజ్జుల యల్లమందరెడ్డి కాలనీ లో సోమవారం కొమరగిరి శ్రీనివాసులు అధ్యక్షతన సిపిఐ పార్టీ శాఖ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై రవీంద్రబాబు మాట్లాడుతూ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పార్టీ సిపిఐ అని పేద బడుగు వర్గాల కోసం వారి హక్కుల కోసం పార్టి పనిచేస్తుందని పార్టిలో నిబద్ధతతో ఉండాలన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ పేదలు వేసుకున్న గుడిసెల స్థలాలకు పట్టాలు ఇచ్చి ప్రభుత్వమే పక్క గృహాలు కట్టించి కరెంట్, రోడ్లు వంటి మౌలిక వసతులు కల్పించా లన్నారు. మండల కార్యదర్శి జిపి రామారావు మాట్లాడుతూ యానదులు ఇప్పటికీ దౌర్భాగ్య పరిస్థితిలో ఉన్నారని చేపలు పట్టు కొనుటకు వారికి పర్మిషన్ ఇచ్చి వలలు సహాయం చేసి ప్రభుత్వం వారిని ఆదుకోవాలన్నారు.ముందుగా సిపిఐ పార్టీ ఎర్ర జెండాను ఎగరవేయడం జరిగింది. అనంతరం 11 మంది సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. శాఖ కార్యదర్శిగా తిరువీధుల శ్రీనివాసులు, సహాయ కార్యదర్శిగా జయంపు పవిత్ర, మిగిలిన 9 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఖాసిం వలి, సిపిఐ నాయకులు గులాం, కృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు పూర్ణచంద్ర రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ కల్యాణ్, కోటమ్మ, కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు పత్రాలు ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: తప్పుడు పత్రాలు ఇచ్చిన అధికారులపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కర్లపాలెం గ్రామస్తురాలు పిట్ల కొటేశ్వరమ్మ తహశీల్దార్ సుందరమ్మను అభ్యర్దించారు.కర్లపాలెం రెవిన్యూ కార్యాలయం వద్ద విలేకర్లతో కొటేశ్వరమ్మ మాట్లాడుతూ ఎంవిరాజుపాలెంకు చెందిన తన కుమారుడు వెంకట తిరుపతిరెడ్డి ఆర్మీలో పనిచేసి వచ్చి సుమారు 7 సంవత్సరాలు క్రితం కొడుకు కోడలు చనిపోయారన్నారు.గార్డియన్ సర్టిఫికెట్ పొంది వారి పిల్లలను చదివిస్తూ పోషిస్తున్నానన్నారు.కుమారునికి వచ్చే పెన్షన్ డబ్బులు అధికారులు ఫోర్జరీ పత్రాలతో తప్పుడు ఫ్యామిలీ సర్టిఫికెట్ ఇచ్చారన్నారు.దీనిపై బాపట్లలోని జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేయగా విచారణ చేయమని కర్లపాలెం తహశీల్దార్ ను అదేశించారని తెలిపారు. విచారణ చేసి కుమారుని పెన్షన్ డబ్బులు వచ్చే విధంగా చూడాలని కోరానని కొటేశ్వరమ్మ తెలిపారు.

## సింగరకొండ క్షేత్రం అభివృద్ధికి దాతలు విరాళాలు



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ క్షేత్రంలో పలు అభివృద్ధి పనుల కు దాతలు విరివిగా విరాళాలు అందిస్తున్నారు. కాకానిపాలెం వాస్తవ్యులు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కన్నెబోయిన అనంతలక్ష్మి బాలవీరయ్య దంపతులు మారుతి భవన్ రూము నకు అవసరమైన ఏసీ, గీజర్, మంచం, వగైరా విరాళముగా అందించారు. కాకానిపాలెం వాస్తవ్యులు దివంగత సం దిరెడ్డి హనుమంతురావు మరియు మెల్లంపూడి లక్ష్మయ్య గార్ల జ్ఞాపకార్థం సందిరెడ్డి రమేష్ ధర్మపత్ని భారతి స్వామివారి రాతి ముఖమండపం నిర్మా ణమునకు రూ 1,00,116/- విరాళంగా అందించారు.దాతలకు ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడు తగు రసీదు, తీర్థ ప్రసాదాలు అందించారు.

## స్నేహహస్తం భోజనం వసతి



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి రోగులకు వారి బంధువులకు, యాచకులకు, మతిస్థిమితం లేని వారికి స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం భోజన వసతిని కల్పించారు. అలాగే గర్భిణీ మహిళలకు బ్రెడ్స్ (రొట్టెలు) అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ తిరుపతిరెడ్డి, ప్రముఖ వైద్యులు డాక్టర్ పెరుగు మురళీకృష్ణ ప్రారంభించారు. స్నేహహస్తం అధ్యక్షులు సుధీర్ బాబు మాట్లాడుతూ వారంలో రెండు రోజులు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే గర్భిణీ మహిళలకు, పేదలకు మావంతు సహకారం అందిస్తామని, పేదల ఆకలి తీర్చడం ఎంతో సంతోషంగా ఉందని ఇటువంటి సేకార్యక్రమాలకు ఎల్లప్పుడు మా స్నేహ హస్తం అందుబాటులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది శంకర్, స్నేహ హస్తం సభ్యులు బేబీ రాజ్, కాసిం పీరా, కాసిం, మోహన్ కుమార్, అక్బర్ వలి తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో డిక్టేషన్ పోటీలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: వేసవి శిక్షణ తరగతులలో భాగంగా శాఖ గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులతో పుస్తక పఠనం చేపించి అనంతరం పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే క్రమంలో తెలుగులో డిక్టేషన్ పోటీలు నిర్వహించారు. ఉలవపాడు గ్రామానికి చెందిన భోగినేని జానకి రామానాయుడు 55 మంది విద్యార్థులకు గ్రంథాలయ శాశ్వత సభ్యత్వం ఇప్పించారు. పిల్లల తరపున గ్రంథ పాలకుడు డి.కోటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య
www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# వైశాఖ బుద్ధ జయంతి వేడుకలు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ప్రపంచ మానవాళికి స్వేచ్ఛ,సమానత్వం, సౌభ్రాతృత్వంతో కూడిన జీవన విధానం పంచశీలను అనుసరించడం ద్వారానే సాధ్యమని ప్రబోధించిన గౌతమ బుద్ధుని జయంతి వేడుకలను సోమవారం మండల కేంద్ర మైన భట్టిప్రోలు బౌద్ధ క్షేత్రం వద్ద ఎస్సీ,ఎస్టీ,ప్రజా సంఘాలు,బౌద్ధ సంఘాల నేతలు ఘనంగా నిర్వహించారు.ముందుగా బౌద్ధ స్తూపం చుట్టూ బౌద్ధ నామస్మరణతో ప్రదక్షిణలు చేసి బుద్ధ భగవానుడు, నవబుద్ధుడు అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సభా కార్యక్రమానికి,ది ఆది ఆంధ్ర నవబుద్ధిష్ట సొసైటీ కార్యదర్శి, న్యాయవాది దోవా రమేష్ రాంజీ అధ్యక్షత వహించగా ప్రధాన వక్తగా విచ్చేసిన బోధి కంచర్ల కోటేశ్వరరావు ప్రసంగిస్తూ భారతదేశంలో భట్టిప్రోలు బౌద్ధ స్తూపం అతి పురాతనమైనద న్నారు. ఈ క్షేత్రం బహు విశిష్టత కలిగిన క్షేత్రంగా ప్రసిద్ధి చెందినదన్నారు.ఆంధ్ర రాష్ట్రంలోని అమరావతి, నాగార్జునసాగర్ బౌద్ధ స్తూపాలకన్నా ముందే భట్టిప్రోలు స్తూపం నిర్మిత మైందన్నారు.అట్టి స్థూపం యొక్క విశిష్టతను వినాశన కారులు అసభ్యకరమైన పదాలతో సంబోధించి బౌద్ధ ఆరామం పట్ల ఉన్న గౌరవాన్ని ప్రజల్లో ఏహ్య భావాన్ని కల్పించడం శోచనీయమ న్నారు.అంబేద్కర్ వాదులని చెప్పుకునే ప్రతి ఒక్కరు పూర్తిస్థాయి బౌద్ధులుగా మారాలని, లేకుంటే భారత దేశంలో అంబేద్కర్ వాదులకు విలువలేదని పేర్కొన్నారు.మరో బోధి గుంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో బౌద్ధ ధర్మాన్ని వ్యాప్తింపజేయటంలో రేపల్లె ప్రాంతానికి చెందిన గోవతోటి లాజరస్ చేసిన కృషి ఎనలేనిదన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామ సర్పంచ్ దారా రవి కిరణ్మయి మాట్లాడుతూ ప్రజలు సుఖదుఃఖాలను వీడి స్వేచ్ఛగా జీవించా లంటే బౌద్ధ మార్గం అనుసరణీయమన్నారు. మహిళల హక్కులు అంశాన్ని బౌద్ధ దర్మం నుండి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్వీకరించిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎరుకల సేవా సంఘం రాష్ట్ర



ఉపాధ్యక్షులు బొడ్డు బసవకోటేశ్వరరావు, యానాది మహానాడు రాష్ట్ర కన్వీనర్ పూరేటి మాణిక్యరావు,జై భీమ్ రావు భారత్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు బర్రె కోటయ్య,రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు బడుగు గోపి,ఎస్సీ టీచర్స్ యూనియన్ రేపల్లె డివిజన్ నాయకులు దర్శి భాస్కరరావు,ది ఆది ఆంధ్ర నవబుద్ధిష్ట సొసైటీ కార్యవర్గ సభ్యులు జడా రవీంద్రబాబు,జాలాది మోజెస్,న్యాయవాది కొనకాల ప్రసాద్, దాసరి వెంకటేశ్వరరావు, తురిమెళ్ళ శ్రీధర్, పోతర్లంక శివ వెంకటేశ్వరరావు, నెరుసు వెంకటరావు నాయుడు,కర్రా బాబురావు, దోనెపాటి శాలిని,కనపర్తి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యానాదులతో వెట్టిచాకిరి స్పందించిన కలెక్టర్



సూర్యా ప్రతినిధి బాపట్ల: రేపల్లె నియోజకవర్గ బొబ్బర్లంక గ్రామం విశ్వరం యానాది మత్స్య కారులకు న్యాయం చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బొబ్బర్లంక యానాది మత్యకార కుటుంబాలకు చెందినవారు తమ కుటుంబాలను వెట్టి చాకిరీ నుండి ముక్తి చేయాలని కోరుతూ అర్జీలు ఇచ్చారన్నారు. యానాది మత్స్యకార కుటుంబాలకు చెందిన మైనర్లను, చిన్న పిల్లలను కూలి పనులు తీసుకువెళ్లి పెట్టి చాకిరీ చేయిస్తున్నారని తమకు సరైన కూలీలు, వసతులు కల్పించడం లేదని వారు తెలియజేశారన్నారు. రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి, డివిజనల్ పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు.

## కలెక్టర్‌కు ధన్యవాదాలు తెలిపిన కాలేషా



సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలియజేశారు నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి అధ్యక్షులు కాలేషా. జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ ప్రక్రియలో దివ్యాంగులకు ఎదురవుతున్న సమస్యలను కలెక్టర్ కు అర్జీ ద్వారా తెలిపారు. అర్జీలోని వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లాలోని పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో దివ్యాంగులకు వీల్ చైర్స్, త్రాగునీరు వసతి, సహాయకులకు కుర్చీలు లేవని రోజుకు 50 మంది దివ్యాంగులు వైద్య పరీక్షలకు వస్తున్న క్రమంలో ఒక్క వైద్యుడుతో పరీక్షలు నిర్వహిస్తున్నందున సమయపాలన వృధా అవుతుందని మౌలిక సదుపా యాలు లేనందున దివ్యాంగులు ఇబ్బంది పడుతున్నారని సచివాలయాల సిబ్బందిని సహాయకులుగా డాక్టర్ల వద్ద ఏర్పాటు చేసి దివ్యాంగులకు కనీస సౌకర్యాలను ఏర్పాటు చేస్తే దివ్యాంగుల ఇబ్బందులను కొంతవరకైనా తగ్గించే విధంగా ఉంటుంది. దివ్యాంగులకు వైద్య పరీక్షలకు హాజరు కావాలని ఇచ్చే నోటీసులు వారం రోజులు ముందుగా ఇప్పించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులకు మౌలిక వసతులు కల్పించాలని ఆదేశాలు జారీ చేసినందున కలెక్టర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు కాలేషా. అర్జీ ఇచ్చిన వారిలో వెంకటేశ్వర్లు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యకు మోడ్రన్ రిచ్ స్కూల్ ప్రాధాన్యం: కరస్పాండెంట్ ఐజక్



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: విద్యార్థులకు ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించే విషయంలో మోడ్రన్ రిచ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని స్కూల్ కరస్పాండెంట్ పాలపర్తి ఐజక్ తెలియజేశారు.పాఠశాల సమ్మర్ క్యాంప్ లో భాగంగా సోమవారం మదర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లి పాత్ర ప్రాముఖ్యమైందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పాఠశాలను సందర్శించి పాఠశాల యొక్క ప్రాధాన్యతను తెలుసుకోవాలన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీనియర్ తెలుగు పండిట్ శేషా రంగనాథ్ మాట్లాడుతూ మోడ్రన్ రిచ్ స్కూల్లో విద్యార్థులకు కావలసిన ల్యాబ్ సౌకర్యం, కంప్యూటర్ స్కూల్ బోధన ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ జయ మాస్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఆలోచన విధానాలకు అనుగుణంగా పాఠశాలలో అన్ని వసతులతో కూడిన విద్య బోధన జరిగేందుకు యాజమాన్యం అధిక ప్రాధాన్య పిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ దానయ్య, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## దేవస్థానంలో వేలంపాటల ఆదాయం రూ.11లక్షలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి దేవస్థానం నందు ఇత్తడి, స్టీలు, అల్యూమినియం, పాత ఇనుము సామానులకు సోమవారం నిర్వహించిన వేలంపాటల ద్వారా ఆదాయం సుమారు 11,00,000 రూపాయలు వచ్చినట్లు ఇఓ శ్రీ గిరిరాజునరసింహబాబు తెలిపారు. సోమవారం దేవస్థానం ఆవరణలో దేవాదాయశాఖ అధికారి డి.వంశీకృష్ణారెడ్డి పర్యవేక్షణలో ధర్మకర్త కె.చినఆదినారాయణ సమక్షంలో నిర్వహించిన వేలంపాటలలో ఇత్తడి సామానులు కేజీకి 500,అల్యూమినియం సామానులు కేజీ 181, స్టీలు సామానులు కేజీ 34, పాతఇనుము సామానులు కేజీ 26,బియ్యం కేజీ 26 రూపాయల చొప్పున పాటదారులు పాడుకున్నట్లు ఆదాయం సుమారు 11లక్షల రూపాయల వరకు వచ్చినట్లు ఇఓ తెలిపారు. అదేవిధంగా దేవస్థానం ఆదివారం ఆదాయం 2,16,060



రూపాయలు వచ్చినట్లు పూజాటికెట్లు ద్వారా 81,280 లడ్డుప్రసాదం అమ్మకం ద్వారా 29,940 శాశ్వత అన్నదాన పథకానికి 68,660 పంచామృత అభిషేకంకు 22,064 మహాప్రాకారం నిర్మాణానికి 11,116 ఇతర విరాళాల కింద 3,000 వచ్చినట్లు స్వామివారికి సుమారు 13,600 విలువ గల వెండి శఠగోపురం మురుగుమ్మి వాస్తవ్యులు గోదురు ఆదినారాయణ, వినిత దంపతులు అందజేసినట్లు ఇఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది, పాటదారులు, స్థానికులు పాల్గొన్నారు.

## మంత్రి స్వామికి దళిత సంఘాలు వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు ఆన్లైన్ చేసుకునేందుకు, దరఖాస్తు గడువు పెంచాలని దీంతోపాటుగా వయోపరిమితి పెంచాలని ఎస్‌సి జనాభా దామాషా ప్రకారం, పథకాల యూనిట్లు సరిపడ పెంచాలని కోరుతూ సోమవారం ఒంగోలులోని ప్రకాశం భవనంలో డిఆర్సి సమావేశ మందిరంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామికి మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్ర ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ, ఎస్సీ కార్పొరేషన్ లోన్ల దరఖాస్తుకు గడువు పెంచి, ఎస్సీలకు బీసీల మాదిరిగానే వయోపరిమితి 60 సంవత్సరాలకు పెంచాలని, యూనిట్ల సంఖ్య పెంచాలన్నారు. అదేవిధంగా ఎన్ ఎస్ఎఫ్‌డిసి లోన్లను తిరిగి పునరుద్ధించా లని, మంత్రి స్వామి దృష్టికి తీసుకుపోగా,



మంత్రి బాల వీరాంజనేయ స్వామి స్పందిస్తూ ఎస్సీ కార్పొరేషన్, బీసీ, ఎస్టీ కార్పొరేషన్లను కూడా, రాష్ట్రవ్యాప్తంగా లోన్ల విషయం ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకుం ెళ్లానని, వాటిపై దళిత సంఘ నాయకులతో సమావేశం ఏర్పాటు చేస్తానని, మరియు ఈ ఆర్థిక సంవత్సరమే ఎన్ఎస్ఎఫ్‌డిసి లోన్లు కూడా మంజూరుకై అధికారులతో మాట్లాడుతు న్నామని, రాష్ట్ర ప్రభుత్వం వీలైనంత త్వరలో ఈ అంశంపై స్పష్టత ఇస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గద్దె త్యాగరాజు మాదిగ, వంశీ మాదిగ, నారాయణ, రవి తదితరులు పాల్గొన్నారు.

## 17న మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం

కనిగిరి, మేజర్‌న్యూస్: శంకర కంటి ఆసుపత్రి పెదకాకాని, జననీ చారిటబుల్ ట్రస్ట్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 17న ఉదయం 9 గంటలకు మెగా ఉచిత నేత్ర వైద్య శిబిరం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో జరుగుతుందని ఎమ్మెల్యే కార్యాలయం ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంకు హాజరగు వ్యక్తులు ఫోటో గుర్తింపు కార్డు (ఆరోగ్య శ్రీ కార్డు, ఆధార్ కార్డు, ఓటరు కార్డు) జిరాక్స్ కాపీతో పాటు తమ సెల్ నంబరుతో రావాలని సూచించారు.అలాగే ఈనెల 19న కంటి ఆపరేషన్లు చేయించుకున్నవారికి ఐ క్యాంపు రివ్యూ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## శ్రీనివాసరావుకు గొట్టిపాటి లక్ష్మి జన్మదిన శుభాకాంక్షలు



దర్శి, మేజర్‌న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు, బడుగు బలహీన వర్గాల పెన్నిధి పల్లా శ్రీనివాసరావుకి జన్మదిన శుభాకాంక్షలును దర్శి టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలియజేశారు. మీ జీవిత మార్గదర్శకత్వం, ప్రజాప్రయోజనాల పట్ల ఉన్న మీకు ఉన్న నిబద్ధత మరింత ప్రజాసేవలో నూతన ఆవిష్కరణలకు దారితీయాలని ఆకాంక్షిస్తున్నాట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు. మీరు ఆయురారోగ్యాలతో, ఆనందంగా ఉండాలని, రాష్ట్ర అభివృద్ధికి మరింత సేవలందించాలని కోరుకుంటున్నట్లు గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తా

### - ఎంపీడీవో సునీత



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని, గ్రామాల్లోని ప్రజల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరిస్తానని ఎంపీడీవో పి సునీత తెలిపారు. ముండ్లమూరు ఎంపీడీవో గా సునీత సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు కృషి చేస్తానని ఈ వ్యాసాలు ప్రజలకు తాగునీటి ఎద్దడి లేకుండా చేస్తానన్నారు. గ్రామాల్లో అంటూ వ్యాధులు రాకుండా ఎప్ప టికప్పుడు పారిశుధ్య పనులను చేయిస్తానన్నారు సునీతను పలు శాఖల అధికారులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## 20న సమ్మెను జయప్రదం చేయండి



ఒంగోలు, మేజర్‌న్యూస్: దశాబ్దాల తరబడి పేరుకుపోయిన కార్మికుల, కర్షకుల సమస్యలను పరిష్కరించాలంటూ ఈనెల 20వ తేదీన కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే దేశవ్యాపిత సమ్మెలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్‌లో నిర్వహించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఈశ్వరయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈశ్వరయ్య మాట్లాడుతూ నిర్వహించే సార్వత్రిక సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని పేర్కొన్నారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో నిర్వహించే సార్వత్రిక సమ్మెకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. దేశంలోని కార్మికులు, కర్షకులు సమ్మెలో పాల్గొని తమ నిరసనను తెలపాలని పిలుపునిచ్చారు.

# అంకమ్మతల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

## ప్రజలందరిని ఆప్యాయంగా పలకరించిన డాక్టర్ లక్ష్మి

## మారెళ్ల గ్రామంలో అంకాలమ్మ తల్లి తిరునాళ్ల కార్యక్రమంలో గొట్టిపాటి లక్ష్మీ





ముండ్లమూరు మేజర్‌న్యూస్: ప్రజలందరి పై అంకమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తెలిపారు. మారెళ్ల గ్రామం లో శ్రీ అంకాలమ్మ తల్లి తిరునాళ్ల కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, అమ్మ వారి ఆశీస్సులు ను దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ తీసుకున్నారు. తిరునాళ్ల సందర్భంగా టిడిపి ఆధ్వర్యంలో విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు. డాక్టర్ లక్ష్మి కి పూర్ణ కుంభం తో అర్చకులు స్వాగతం పలికారు.ప్రతి ఒక్కరిని డాక్టర్ లక్ష్మి ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వృద్ధుల సైతం డాక్టర్ లక్ష్మి కలవడానికి ఉత్సాహం చూపారు. ఈ కార్యక్రమం లో ముండ్లమూరు మండల టిడిపి అధ్యక్షులు కూరపాటి శ్రీను, మండల మాజీ అధ్యక్షులు మందలపు వెంకటరావు, టిడిపి సీనియర్ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షులు మట్టా సుబ్బారెడ్డి, మాజీ ఎంపిటీసీ సుంకర రాఘవరెడ్డి, దేవాలయం కమిటీ, మారెళ్ల గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సీతారామయ్యకు కమ్మ సంఘం ఘన సన్మానం




ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం కార్యాలయంలో ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య ప్రకాశం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా ఘనంగా అభినందించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సీతారామయ్య మాట్లాడుతూ మిత్రులందరి సహకారంతో బ్యాంకును అభివృద్ధి చేస్తానని, రాష్ట్రంలో ఉత్తమ బ్యాంకు గా నిలుపుతానని అన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ రైతుబిడ్డకు దక్కిన గౌరవం అని, సీతారామయ్య హయాంలో రైతులకు విస్తృతంగా సేవలు అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అలా హనుమంతరావు, చిడిపోతు వెంకటేశ్వర్లు,కాట్రగడ్డ రఘుపతి రావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, పోతినేని శ్రీనివాస రావు, గోగినేని శ్రీనివాసరావు, మోటుపల్లి వెంకటేశ్వర్లు చౌదరి, మన్నం సుబ్బారావు, గోగినేని కిషోర్,నంబూరి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ విజిలెన్స్ విస్తృత తనిఖీలు



ముండ్లమూరు మేజర్‌న్యూస్ : దర్శి డివిజన్ పరిధిలోవిద్యుత్ విజిలెన్స్ విభాగం, ఆపరేషన్ విభాగం సోమవారం సంయుక్తంగా ముండ్లమూరులో దాడులు నిర్వహించారని డిపి ఈ విజిలెన్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి ఉషారాణి, ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరావు తెలిపారు. 34 మంది అధికారులు 102 మంది సిబ్బందితో 34 బంధాలుగా ఏర్పడి మండలంలోని 3460 విద్యుత్ కనెక్షన్ లో తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. 22 మందిపై కేసులు నమోదు చేసి రెండు లక్షల పదమూడు వేల రూపాయలు అపరాధ రుసు విధించినట్లు అధికారులు తెలిపారు. ఈదా డులో విజిలెన్స్ సిఐ బీటి నాయక్, డిఇలు శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు కృష్ణారెడ్డి, డి ఈ ఈ హరిబాబు డివిజన్ పరిధిలోని ఏఈలు సిబ్బంది పాల్గొన్నారు

## దర్శి డిఈఈగా రవికుమార్



దర్శి మేజర్‌న్యూస్: దరిశి విద్యుత్ శాఖ డీఈ ఈ గా రవికుమార్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. కైకలూరు రూరల్ ఏఈ గా పని చేస్తూ పదోన్నతపై రవికుమార్ దర్శికి బదిలీ అయ్యారు. ఎక్కడ పనిచేస్తున్న కృష్ణారెడ్డి పామూరుకు బదిలీ అయ్యారు. నూతనంగా విద్యుత్ బాధ్యతలు చేపట్టిన రవికుమార్ను ఏఈ లు సిబ్బంది కలసి శుభాకాంక్షలు తెలిపారు.

## 'అనంత సాగర ప్రయాణం నా జీవన ప్రస్థానం' ఆవిష్కరణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: 'అనంతసాగర ప్రయాణం.. నా జీవన ప్రస్థానం' పుస్తక సంపుటికను సోమవారం స్పందన హాల్లో హెల్ప్ టిఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, గ్రామ వార్డు సచివాలయాల మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిలు ఆవిష్కరించారు. బివి సాగర్ 25 సంవత్సరాల ప్రస్థానాన్ని వివరిస్తూ పుస్తకంలో ముద్రించినట్లు తెలిపారు. బివి సాగర్ సేవలను ఇరువురు మంత్రులు కొనియాడారు.

## కొనసాగుతున్న వేసవి విజ్ఞాన తరగతులు



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సంతమాగులూరు శాఖ గ్రంధాలయంలో 12వ రోజు వేసవి విజ్ఞాన శిక్షణ తరగతులు నిర్వహించినట్లు గ్రంథ పాలకుడు బాదం విజయభాస్కర్ రెడ్డి తెలిపారు 14 మంది విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## మూగజీవాలకు దాహార్తి తీరేందుకు నీటితొట్టెలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: సీజర్ రెస్క్యూ అండ్ కేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో భవాని నమకాల (యూఎస్ఏ) వారి ఆర్థికసహకారంతో ఒంగోలులోని హౌసింగ్ బోర్డ్‌లో శక్తి సదన్ ముందు మూగజీవాల దాహార్తి తీర్చేందుకు నీటి తొట్టెలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని భవాని నమకాల వారి సహకారంతో ప్రముఖ జంతు ప్రేమికుడు జగన్నాథం విష్ణువర్ధన్ ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రవి ప్రియ మాల్ అధినేత జనసేన నాయకులు అయినా రవిశంకర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు నీటి తొట్టెల నింపి మూగజీవాల దాహార్తి తీరేందుకు శ్రీకారం పలికారు. రవి శంకర్ మాట్లాడుతూ మనుషులైతే ఏదైనా అడగగలరు కానీ జంతువులు నోరు తెచ్చి వాటి దాహాన్ని చెప్పలేవు కనుక మనమే వాటి పట్ల దయతో ఇలాంటివి ఏర్పాటు చేయాలన్నారు. విష్ణువర్ధన్‌ని వారికి సహకరించిన మహిళా నాయకురాలు రచయిత్రి తేళ్ళ అరుణని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం(నరసం) రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు తేళ్ళ అరుణ హెల్ప ఫర్ అనిమల్స్ సొసైటీ అధ్యక్షులు అరుణ సికిందర్, జంతు ప్రేమికురాలు బిందు, మహిళాభ్యుదయ సమితి కోశాధికారి బీరం అరుణ, హరి శంకర్, ప్రభు కుమారి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్‌తో అందరికీ సమాన హక్కులు




చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల ఎస్సీ వర్గీకరణతో అందరికీ సమాన హక్కులు లభిస్తాయని లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు అన్నారు. చీరాల వాడరేవు రోడ్ల నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యమ సంకల్పం విజయానికి నాంది ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ ఫలాలు 59 ఉపకులాలకు సమాన వాటా దక్కిందని ఉద్యమనేత కృష్ణ మాదిగ అభినదనలు తెలుపుతూ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరులకు ముందుగా శ్రద్ధాంజలి ఘటించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి ఎస్సీ వర్గీకరణ చేయడం ద్వారా మాదిగల జీవితాల్లో సమగ్ర అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ళ పోరాటం ద్వారా ఎస్సీ వర్గీకరణ కళ నెరవేరిందన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ, బాపట్ల జిల్లా ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ బాపట్ల జిల్లా అధ్యక్షులు దుడ్డు వందనం మాదిగ, ఎంఈఎఫ్ బాపట్ల జిల్లా అధ్యక్షులు వంగివరపు రమేష్ మాదిగ, చీరాల నియోజకవర్గ ఎంఈఎఫ్ అధ్యక్షులు తేళ్ల రమేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## క్విస్‌లో స్టార్టప్, ఐపి మేనేజ్మెంట్‌పై వర్క్‌షాప్




ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో స్టార్టప్‌లు, ఐపి మేనేజ్మెంట్ అంశంపై వర్క్ షాప్ జరిగింది. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ డిపార్ట్ మెంట్ విద్యార్థులు ఈ వర్క్ షాప్‌లో పాల్గొని వివిధ అంశాలపై శిక్షణ పొందారు. ఎన్ ఐటీ ఏపీలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ వి.సందీప్ ఈ వర్క్ షాప్‌లో వివిధ అంశాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు వారి వారి విభాగాల్లో నిష్ణాతులయ్యేందుకు వర్క్ షాప్స్ ఎంతగానో ఉపయోగపడతాయని ఈ సందర్భంగా క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రి అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ మౌళి చంద్ర, కో-ఆర్డినేటర్ డి.శివ నాగరాజు, ఐఐసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.ధరణి తదితరులు పర్యవేక్షించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ వర్క్ షాప్‌లో పాల్గొన్ని అనేక కొత్త అంశాలను నేర్చుకున్నారు.